RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 67, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 09 - జూన్ - 2026 , వెల రూ.5/-

## జూన్ 15 తర్వాత తేలుస్తా..
# బరాబర్ జవాబిస్తా

### రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- హైదరాబాద్ అభివృద్ధిని కేంద్ర మంత్రి అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు
- మెట్రో, మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు పనులకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శ
- ఉప్పల్ నియోజకవర్గంలో రూ.1600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వివరాలు 2లో..

హైదరాబాద్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. జూన్ 15వ తేదీ తర్వాత ఆయన సంగతి బరాబర్‌గా తేలుస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉప్పల్‌లో రూ.1600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సభలో సీఎం వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ప్రజలతో గోక్కున్నవాడు ఎవరూ బాగుపడలేదు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు



2లో

## 27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణం

- స్కూళ్ల కుదింపు.. రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు
- తెలంగాణలో స్కూళ్ల కుదింపుపై మొదలైన రాజకీయ దుమారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ నేత కవిత

## ధవళేశ్వరం బ్యారేజీకి మహర్దశ..
## రూ.124 కోట్లతో ఆధునికీకరణ పనులు!

- 46 ఏళ్ల తర్వాత ధవళేశ్వరం బ్యారేజీకి పూర్తి స్థాయిలో అప్‌గ్రేడేషన్‌తతత



2లో



2లో

### రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని
## కాగ్ బట్టబయలు చేసింది

### తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య

- నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర
- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేది

హైదరాబాద్: నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై మిగతా 2 లో

### ప్రధాని, రాష్ట్రపతి ఇద్దరూ ఉత్తర భారత్‌కు
## చెందినవారేనన్న రేవంత్ రెడ్డి

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన శివసేన(యూబీటీ)



2లో

- దేశాన్ని విడదీయొద్దు.. రేవంత్ రెడ్డికి 'ఇండీ' మిత్రపక్షం హితవు!

### ఏపీలో రేర్‌ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్
## ఏర్పాటును పరిశీలించండి

### పారిశ్రామిక వ్యర్థాలు, మైనింగ్ టెయిలింగ్స్ నుంచి అరుదైన లోహాలు వెలికితీసేందుకు, సాంకేతికతను అందించడంలో భాగస్వాములు కావాలి

ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ ల్యాబ్ ఏర్పాటుకు చొరవ చూపండి

25 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 7 అంతస్తుల్లో ఈ మ్యూజియం ఏర్పాటైంది.



అమరావతి: రాష్ట్రంలోని విశాఖపట్నం, శ్రీకాకుళంలో ఉన్న ఖనిజ వనరుల ఆధారంగా డీప్ ప్రాసెసింగ్, రేర్‌ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను మిగతా 2 లో

### డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ భూదందాలు..
## సస్పెండ్ చేసిన ప్రభుత్వం!

### బీఆర్ఎస్ హయాంలో చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు.. కంచే చేను మేసినట్లుగా ప్రభుత్వ భూములను కొల్లగొట్టారు

భూ దందాలకు, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు ప్రాథమికంగా తేలింది

బహిరంగ మార్కెట్లో గజం సుమారు రూ.2లక్షల ధర ఉన్న హైకోర్టు గేట్ల వద్ద హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు బయటపడింది



హైదరాబాద్: హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. హౌసింగ్ బోర్డులో 2013 నుంచి 2018 వరకు మిగతా 2 లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు 'ఇండియా' కూటమి డిమాండ్..

### ఢిల్లీ భేటీలో 5 కీలక నిర్ణయాలు!




ఢిల్లీ: నీట్, సీబీఎస్ఈ పరీక్షల వివాదాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని 'ఇండియా' కూటమి నేతలు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం ప్రతిపక్ష 'ఇండియా' కూటమి సమావేశం ముగిసిన అనంతరం మిగతా 2 లో




## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి
## అధికారులకు పవన్ ఆదేశం

### ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు

### రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు

### నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలింది

అమరావతి: గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు మిగతా 2 లో




2లో

### రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతున్నాయి

- రూ.20 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వస్తున్నాయి
- 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి
- బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూములను సర్వే చేశాం
- గొడ్డలి పట్టుకునే చేతులకు రైతుల బాధలు గుర్తొస్తాయా?

## పరీక్షలంటే తెలియని వారు కూడా
# బురద జల్లుతున్నారు

### గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదు

- పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అంటూ ప్రశ్న



అమరావతి: పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు మిగతా 2 లో

### పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై
## సుప్రీంకోర్టు కీలక తీర్పు

### కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన గాజుల తిరుపతి కేసులో సుప్రీం తీర్పు

### పెళ్లికి ముందు మేజర్లు ఇష్టపూర్వకంగా సంబంధం పెట్టుకుంటే తప్పుకాదన్న కోర్టు

### మారుతున్న కాలంలో ఇది సాధారణమైందన్న అత్యున్నత న్యాయస్థానం

### దీని ఆధారంగా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమన్న కోర్టు ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశం

ఢిల్లీ: ఇద్దరు మేజర్లు ఇష్టపూర్వకంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం పెట్టుకుంటే.. దాని ఆధారంగా వారి ప్రవర్తన లేదా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పరస్పర అంగీకారంతో సాగిన ఇలాంటి సంబంధాలను చట్టం ఏమాత్రం నిషేధించలేదని



## జులైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం: పీయూష్ గోయల్

ఢిల్లీ: సుదీర్ఘకాలంగా చర్చల దశలో ఉన్న భారత్-అమెరికా ప్రతిష్ఠాత్మక వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది. వచ్చే జులైలో ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం ప్రకటించారు. ఇటీవలి కాలంలో పన్నుల విషయంలో ఇరు దేశాల మధ్య స్వల్ప వివాదం తలెత్తినప్పటికీ.. చర్చలు మాత్రం వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించుకుంటూ.. పరస్పర మార్కెట్ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ ద్వైపాక్షిక ఒప్పందం ముఖ్య ఉద్దేశమని గోయల్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో భారీ ప్రయోజనం చేకూరనుంది. గత కొన్ని వారాలుగా ఇరు దేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయని, అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు జూన్ 5న ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అమెరికా వాణిజ్య విభాగానికి చెందిన పూర్తి స్థాయి బృందం పాల్గొందని గోయల్ గుర్తుచేశారు. ఆ భేటీలోనే ఒప్పందానికి అడ్డంకిగా ఉన్న చాలా అంశాలపై ఒక స్పష్టత వచ్చిందన్నారు. జులై మధ్య నాటికి ఇరు దేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసేలా మొదటి విడత ఒప్పందాన్ని అమలు చేసే స్థితికి చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఒక ప్రాథమిక అవగాహన కుదిరింది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొన్ని పన్నుల నిర్ణయాలపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో చర్చలు కాస్త నెమ్మదించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారుల భేటీ తర్వాతే మళ్లీ ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 12.5 శాతం పన్ను విధించాలని అమెరికా గత వారమే ఓ ప్రతిపాదన తెచ్చింది. నిర్బంధ శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను అడ్డుకోవడంలో భారత్ తగిన చర్యలు తీసుకోలేదనే నెపంతో ఈ ప్రతిపాదన చేశారు. అయినప్పటికీ, వాణిజ్య బంధాన్ని దెబ్బతీసుకోవద్దనే ఉద్దేశంతో ఇరు దేశాలు చర్చలను నిరంతరం కొనసాగిస్తున్నాయి. తఅమెరికా ప్రస్తుతం భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలను సురక్షితం చేసుకోవడానికి దేశాలు ప్రయత్నిస్తున్న తరుణంలో.. ఈ ఒప్పందం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. మంత్రి పీయూష్ గోయల్ చెప్పిన టైమ్‌లైన్ ప్రకారం అన్నీ సజావుగా సాగితే.. జులై మధ్యకల్లా ఇరు దేశాల మధ్య సరికొత్త ఆర్థిక అధ్యాయం మొదలవుతుంది.

## ధవళేశ్వరం బ్యారేజీకి మహర్దశ.. రూ.124 కోట్లతో ఆధునికీకరణ పనులు!

గోదావరి: గోదావరి డెల్టా జిల్లాల జీవనాడి, చారిత్రాత్మక ధవళేశ్వరం బ్యారేజీ (సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ) ఆధునికీకరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బ్రిటీష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఈ బ్యారేజీ నిర్మాణానికి దాదాపు 46 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు పూర్తి స్థాయిలో ఆధునీకరణ లభించబోతోంది. బ్యారేజీ భద్రతను పెంచడం, నీటి నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా గోదావరి డెల్టా పరిధిలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ధవళేశ్వరం బ్యారేజీకి చివరిసారిగా 1980లో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు చేశారు. అయితే దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ బ్యారేజీలోని పలు భాగాలు బలహీనపడ్డాయి. ముఖ్యంగా ఇందులోని 117 గేట్లు తీవ్రంగా తుప్పు పట్టిపోవడంతో, వాటి భద్రతపై నిపుణుల కమిటీలు తమ నివేదికల్లో పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాయి. దీంతో అలర్ట్ అయిన ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తలకెత్తుకుంది. ఈ ఆధునీకరణ పనుల కోసం ప్రభుత్వం మొదట సుమారు రూ.150 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించింది. చివరకు 'బేకమ్' (బీఈఎమ్) కంపెనీ రూ.124.34 కోట్లకు ఈ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా పాతబడిపోయిన, తుప్పు పట్టిన 117 గేట్లను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కొత్త గేట్లను అమర్చనున్నారు. ఈ ఆధునీకరణ పనులన్నింటినీ రాబోయే రెండేళ్ల కాలపరిమితిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పనులు పూర్తయితే బ్యారేజీ నీటి నిల్వ, విడుదల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల వ్యవసాయ రంగానికి, దీర్ఘకాలిక నీటి అవసరాలకు ఈ ప్రాజెక్ట్ ఒక పెద్ద బూస్ట్‌లా నిలవనుంది. అవసరమైన అధికారిక ఫార్మాలిటీస్ ముగిసిన వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నాయి.

## ప్రధాని, రాష్ట్రపతి ఇద్దరూ ఉత్తర భారత్‌కు చెందినవారేనన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఓ కార్యక్రమంలో చేసిన 'ఉత్తర-దక్షిణ భారత' వ్యాఖ్యలపై 'ఇండీ' కూటమి మిత్రపక్షం శివసేన (యూబీటీ) తీవ్రంగా స్పందించింది. దేశాన్ని రాష్ట్రాల వారీగా ముక్కలు చేసేలా మాట్లాడటం ఏమాత్రం సరికాదని హితవు పలికింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రాంతీయ విభేదాల కంటే జాతీయ ఐక్యతకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఈ వివాదంపై శివసేన (యూబీటీ) అధికార ప్రతినిధి ఆనంద్ దూబే మాట్లాడుతూ.. "మన భారతదేశం ఓ అందమైన పూలగుచ్ఛం లాంటిది. అందులో ఒక్కో పువ్వు ఒక్కో రంగులో, ఒక్కో సువాసనతో ఉంటుంది. కానీ అవన్నీ కలిస్తేనే ఒక అందమైన గుచ్ఛం అవుతుంది" అని దూబే వ్యాఖ్యానించారు. భౌగోళిక, భాషా వ్యత్యాసాలతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రానికి సమాన గౌరవం దక్కాలని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం వస్తే మనం ఉత్తర భారతం, దక్షిణ భారతం అని చూసుకోమని దూబే వ్యాఖ్యానించారు. మనమందరం భారతీయులుగానే నిలబడతామని, రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు. రేవంత్ కాంగ్రెస్ సీనియర్ నేత అయినప్పటికీ కూటమి భాగస్వామ్య పక్షంగా దేశ సమగ్రత విషయంలో తాము రాజీపడేది లేదని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇటీవల బెంగళూరులో జరిగిన ఓ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రధాని, రాష్ట్రపతి ఇద్దరూ ఉత్తర భారతానికి చెందినవారేనని.. దక్షిణాది ప్రాతినిధ్యం వహించే బలం బీజేపీకి లేదని ఆరోపించారు. దక్షిణ భారతదేశ ప్రజలు ఈ దేశంలో 'రెండో శ్రేణి పౌరులుగా' బతకడానికి ఇష్టపడరని అనడం చర్చనీయాంశంగా మారింది.

## రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతున్నాయి

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రూ.20 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వస్తున్నాయని.. దీని ద్వారా 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని సిద్ధాంతంలో ఏర్పాటు చేసిన 'మీ భూమి.. మీ హక్కు' కార్యక్రమంలో రైతులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూములను సర్వే చేశామన్నారు. ఎవరైనా హ్యాక్ చేసినా వెంటనే తెలిసిపోతుందని చెప్పారు. రైతుల సమక్షంలో సర్వే చేసి ఈకేవైసీ తీసుకున్నామని వివరించారు. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామని.. 26.46 లక్షల మందికి పట్టాదారు పాసు పుస్తకాలిచ్చామన్నారు. "మెగా డీఎస్సీ నిర్వహించి 16,500 మందికి టీచర్ పోస్టులిచ్చాం. ఎన్ని కుట్రలు పన్నినా ఏడాదిలోగా ఉద్యోగాలు భర్తీ చేశాం. గొడ్డలి పార్టీ చేసేవన్నీ తప్పుడు ప్రచారాలే. నేరాలు- ఘోరాలు వాళ్లే చేసి.. ఎదుటివాళ్లపై వేస్తారు. బాబాయ్‌ని చంపేసి గుండెపోటుగా చిత్రీకరించారు. ఇక్కడి నుంచి గొడ్డలి పార్టీ నేతలు తెలంగాణకు కూడా వెళ్లారు. అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల ఆస్తులు కొట్టేశారు. ఇలాంటి నేతలను గొడ్డలి పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదు. ఇక్కడ వాళ్ల ఆటలు సాగవని.. తెలంగాణలో రికార్డులు తారుమారు చేశారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతుల బాధలు గుర్తుకురావు. కోడికత్తి డ్రామాలాడే వారికి వరి కోతలు తెలియవు. గంజాయి బ్యాచ్‌ను ఓదార్చే వారికి సాగు తెలియదు. ఆలయాలపై దాడి చేసేవాళ్లకు ప్రజల మనోభావాలు తెలియవు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించాలని చూశారు.. ఈ జన్మలోనే వారిని ఆ దేవుడు శిక్షిస్తాడు." అని చంద్రబాబు అన్నారు.

## రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసింది

కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

అమరావతి: గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజు సేకరించిన నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో పవన్ సమీక్షించారు. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందన్నారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకోసారి నమూనాలు సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు కూడా నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

మొదటి పేజి తరువాయి

16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.



భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు" అని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు.

రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు. "అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.

గోదావరి జిల్లాలకు పెద్దపీట

దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

గొడ్డలి పార్టీకి రాజకీయాలు చేసే అర్హత లేదు

తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు.

## జూన్ 15 తర్వాత తేలుస్తా..బరాబర్ జవాబిస్తా

మొదటి పేజి తరువాయి



"తెలంగాణ ప్రజలతో గోక్కున్నవాడు ఎవరూ బాగుపడలేదు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ నది ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్డు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపుతున్నారని ఆయన ఆరోపించారు. "రీజనల్ రింగ్ రోడ్డు అనుమతుల కోసం నేను యాభై సార్లు ఢిల్లీకి వెళ్లాను, ప్రధానిని కలిశాను. దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా? హైదరాబాద్ ప్రజలు ఆయనకు ఓట్లు వేయలేదా?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అన్ని అనుమతులు వచ్చాక మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని, మూసీ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, మిగిలిన 25 లక్షల టన్నులను కేంద్రంతో కొనిపించే బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. బీజేపీలో ఉంటూనే చీకట్లో ఇతరులతో కిషన్ రెడ్డి సహకారం తీసుకుంటున్నారని, గతంలో కుమ్మక్కు రాజకీయాలు చేసినందుకే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి విషయంలో తాను రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని సీఎం స్పష్టం చేశారు. "నిజంగా నేను రాజకీయం చేస్తే, బీఆర్ఎస్ నేత బండారు లక్ష్మారెడ్డి తండ్రిగారైన బండారు రాజిరెడ్డి పేరును ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు పెట్టేవాడిని కాదు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తించాం" అని తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతామని, కానీ ఆయన సహకరించడం లేదని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం వల్లే తాను ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నానని, కొడంగల్‌లో ఓడిపోయిన తనను ఇక్కడి ప్రజలే ఆశీర్వదించి గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మల్కాజిగిరిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని, అందులో భాగంగానే పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. మూసీ ప్రక్షాళన రెండో దశను నాగోల్ నుంచి గౌరెల్లి వరకు చేపడతామని, వంద రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేద్దామని, ఇప్పుడు నగరాభివృద్ధికి అందరూ కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇరాన్‌కు వెళ్లొద్దు.. ఆ దేశంలో ఉన్నవారు వెంటనే వచ్చేయండి భారతీయులకు కేంద్రం సూచన

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరడంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు ప్రయాణాలు మానుకోవాలని, ఇప్పటికే అక్కడ ఉన్నవారు వెంటనే దేశం విడిచి వచ్చేయాలని తన పౌరులకు నేడు మరోసారి సూచించింది. ఈ మేరకు టెహరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఈ ప్రాంతంలోని తాజా పరిణామాల దృష్ట్యా ఇరాన్‌కు ఎలాంటి ప్రయాణాలు చేయవద్దని మా పాత సలహాను పునరుద్ఘాటిస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు కూడా అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా దేశం విడిచి వెళ్లాలని సూచిస్తున్నాం" అని ఎంబసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఇటీవల ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడులు పెరిగాయి. ఇరాన్‌లోని మహ్‌షహర్ ప్రాంతంలో ఉన్న పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌పై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. మరోవైపు, సోమవారం ఉదయం ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులన్నింటినీ విజయవంతంగా అడ్డుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది. ఈ దాడుల నేపథ్యంలోనే భారత్ ఈ ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఇజ్రాయెల్ గనక దక్షిణ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ఇజ్రాయెల్, దాని మద్దతుదారులపై వినాశకరమైన దాడులు తప్పవని ఇరాన్ కమాండర్ అలీ అబ్దుల్లాహీ హెచ్చరించారు. అమెరికా పచ్చజెండా ఊపడంతోనే ఇజ్రాయెల్ ఫాస్పరస్ బాంబుల వంటి నిషేధిత ఆయుధాలను వాడుతూ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖొమైనీ, ఇతర సైనిక ఉన్నతాధికారులు మరణించడంతో ఈ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్ పలుచోట్ల డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. ఏప్రిల్ 8న కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ, ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, శాంతి స్థాపన కోసం ఇరాన్, అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నట్లు కూడా నివేదికలు వస్తున్నాయి.

## 27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణం

హైదరాబాద్: రాష్ట్రంలో ఉన్న 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని టీఆర్ఎస్ చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వపు ఈ నిర్ణయం పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉందని ఆమె ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో కవిత ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిర్ణయం అత్యంత దారుణమని ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, కనీసం సమీక్ష కూడా నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాఠశాలలు మూసివేతపై దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని ఆయన గణాంకాలను వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలల హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వాటిపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో రాష్ట్రం విద్యా రంగంపై చర్చ మరోసారి తీవ్రస్థాయికి చేరింది. కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

## మమతకు భారీ షాక్: టీఎంసీకి, ఎంపీ పదవికి సీనియర్ నేత రాజీనామా

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం మూటగట్టుకున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా, ఆ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రే సోమవారం తన ఎంపీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా, 2011 నుంచి పార్టీలో కీలక పాత్ర పోషించిన సుఖేందు నిష్క్రమణ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సోమవారం పార్లమెంటుకు చేరుకున్న సుఖేందు శేఖర్, తన రాజీనామా లేఖను సమర్పించారు. అదేవిధంగా పార్టీని వీడుతున్నట్లు తెలుపుతూ అధినేత్రి మమతా బెనర్జీకి కూడా రాజీనామా లేఖను అందజేశారు. టీఎంసీ పాలనలో పెచ్చరిల్లిన అవినీతి, మహిళల భద్రతలో వైఫల్యం, విద్య, ఆరోగ్య వంటి కీలక రంగాల్లో వెనుకబాటుతనం వంటి అంశాలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు. ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పును గౌరవిస్తూనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. బెంగాల్‌లో నూతనంగా కొలువుదీరిన బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేయడాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 294 స్థానాలకు గాను బీజేపీ 207 స్థానాలను కైవసం చేసుకుని, 15 ఏళ్ల టీఎంసీ పాలనకు తెరదించిన విషయం తెలిసిందే. ఈ ఓటమి అనంతరం పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్రమయ్యాయి. సుమారు 60 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎంపీలు పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారని, వారంతా బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుఖేందు రాజీనామా, రానున్న రోజుల్లో పార్టీలో మరిన్ని రాజీనామాలు చోటుచేసుకునే అవకాశం ఉందనే సంకేతాలిస్తోంది. విపక్ష 'ఇండియా' కూటమి సమావేశం కోసం మమతా బెనర్జీ ఢిల్లీ పర్యటనలో ఉన్న సమయంలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

## ఏపీలో రేర్‌ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటును పరిశీలించండి

అమరావతి: రాష్ట్రంలోని విశాఖపట్నం, శ్రీకాకుళంలో ఉన్న ఖనిజ వనరుల ఆధారంగా డీప్ ప్రాసెసింగ్, రేర్‌ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి నారా లోకేశ్ రష్యాకు చెందిన రేర్‌ఎర్త్ మినరల్స్ సంస్థ గిరెడ్మెట్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులను కోరారు. రష్యా పర్యటనలో భాగంగా ఆ సంస్థ ప్రతినిధులతో లోకేశ్ మాస్కోలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "భారత్‌లో విస్తరిస్తున్న ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లకు సరఫరా చేసేందుకు గిరెడ్మెట్ ప్రాసెసింగ్ టెక్నాలజీని వినియోగించి, నెల్లూరులో ఫుల్ సైకిల్ రేర్‌ఎర్త్ శాశ్వత అయస్కాంతాల తయారీ కోసం నియోడైమియం మ్యాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటులో భాగస్వాములు కావాలి. భారత్ టెక్ కారిడార్‌లో సిద్ధంగా ఉన్న ప్లగ్ అండ్ ప్లే ప్రయోగశాలలు వినియోగించి మెటలర్జీ అల్ట్రా-ప్యూర్ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ ల్యాబ్ ఏర్పాటుకు చొరవ చూపండి. పారిశ్రామిక వ్యర్థాలు, మైనింగ్ టెయిలింగ్స్ నుంచి అరుదైన లోహాలు వెలికితీసేందుకు, సాంకేతికతను అందించడంలో భాగస్వాములు కావాలి" అని కోరారు. మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియంను లోకేశ్ సందర్శించారు. మాస్కో ప్రభుత్వం, రొసాటమ్ స్టేట్ కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ మ్యూజియం అణుశక్తి చరిత్రను మాత్రమే కాకుండా.. శాంతియుత అణు వినియోగ విజయాలనూ వివరిస్తుంది. 25 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 7 అంతస్తుల్లో ఈ మ్యూజియం ఏర్పాటైంది. సోవియట్ అణు ప్రాజెక్టు ప్రారంభ దశల నుంచి ఆధునిక అణుశక్తి రంగ అభివృద్ధి, భవిష్యత్తు శాస్త్రీయ అవకాశాల వరకు వివిధ అంశాలను ఈ మ్యూజియంలో ప్రదర్శిస్తారు. ఇప్పటివరకు 80 దేశాలకు చెందిన 35 లక్షల మంది ఈ ప్రదర్శనశాలను సందర్శించారని నిర్వాహకులు మంత్రి లోకేశ్‌కు వివరించారు.

## డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ భూదందాలు.. సస్పెండ్ చేసిన ప్రభుత్వం!

హైదరాబాద్: హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. హౌసింగ్ బోర్డులో 2013 నుంచి 2018 వరకు డిప్యూటేషన్‌పై హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన రాము నాయక్ అనేక భూ దందాలకు, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు ప్రాథమికంగా తేలిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు.. కంచే చేను మేసినట్లుగా ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని ఆరోపించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ బోర్డు, ప్రభుత్వ స్థలాలు పరిశీలిస్తుండగా.. రాము నాయక్ భూలీలలు బయటకు వచ్చాయని మంత్రి తెలిపారు. బహిరంగ మార్కెట్లో గజం సుమారు రూ.2లక్షల ధర ఉన్న హైకోర్టు గేట్ల వద్ద హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు బయటపడిందని మంత్రి తెలిపారు. హౌసింగ్ బోర్డులో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి సస్పెండ్ అయిన ఇఫ్తాకర్ అహ్మద్ భార్య పేరిట ఈ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఆ తర్వాత 2025లో ఆ భూమి మరొకరి పేరిట మారినట్లు విచారణలో తేలిందని పొంగులేటి తెలిపారు. భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసిన అప్పటి చార్మినార్ సబ్ రిజిస్ట్రార్‌పై కూడా విచారణకు ఆదేశించామని మంత్రి పొంగులేటి తెలిపారు. రాము నాయిక్ భూదందాలపై 2017 నుంచే పలు కేసులు ఉన్నప్పటికీ.. బీఆర్ఎస్ పాలకులు స్పందించలేదని మంత్రి చెప్పారు. విజయనగర్ కాలనీలో 400 చదరపు గజాలు, తుల్జాగూడలో 22 గజాలు, లక్ష్మిగూడలో 130 గజాలు, మహబూబ్ గంజ్‌లో 497 గజాల స్థలాలను రాము నాయక్ పలువురి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని.. వాటన్నింటిపై విచారణ జరుపుతున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కేసుల్లో సబ్ రిజిస్ట్రార్‌ల పాత్రపై విచారణ జరపాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఐజీని ఆదేశించామన్నారు. రాము నాయక్‌పై విచారణ పూర్తి చేసి అన్ని ఆధారాలను నిర్ధారించిన తర్వాత శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తామని తెలిపారు. రాము నాయక్ భూఅక్రమాలకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్‌ను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించామని.. మరో సూపరింటెండెంట్ బోనా నాయక్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించినా.. ఆక్రమణలకు సహకరించినా ఉపేక్షించేది లేదని, ఏ హోదాలో ఉన్నప్పటికీ నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు అక్రమాలకు పాల్పడితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని.. క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు.

## పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

ఢిల్లీ: ఇద్దరు మేజర్లు ఇష్టపూర్వకంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం పెట్టుకుంటే.. దాని ఆధారంగా వారి ప్రవర్తన లేదా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పరస్పర అంగీకారంతో సాగిన ఇలాంటి సంబంధాలను చట్టం ఏమాత్రం నిషేధించలేదని స్పష్టం చేసింది. తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి అనే అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అయితే పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ 2014లో అతనిపై ఓ యువతి క్రిమినల్ కేసు పెట్టింది. ఆ తర్వాత 2015లో లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు రాజీకొచ్చాయి. ఈ పాత కేసును కారణం చూపిస్తూ తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ అతని ఉద్యోగాన్ని రద్దు చేసింది. దీనిపై సదరు అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.. పోలీసు బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో పెళ్లికి ముందే ప్రేమించుకోవడం, శారీరక సంబంధాలు కలిగి ఉండటం సాధారణంగా మారిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇష్టపూర్వకంగా కలిసి ఉన్నంత మాత్రాన, ఆ తర్వాత వారు పెళ్లి చేసుకోలేదనే ఒకే ఒక్క కారణంతో ఒకరు మరొకరిని మోసం చేశారని అనుకోలేమని స్పష్టం చేసింది. ప్రతి ప్రేమకథా పెళ్లితోనే ముగియాలని నియమం ఏమీ లేదని ధర్మాసనం పేర్కొంది. లోక్ అదాలత్‌లో కేసు రాజీపడినంత మాత్రాన అభ్యర్థి తన తప్పును ఒప్పుకొన్నట్లు కాదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. బాధితురాలే స్వయంగా కేసును వెనక్కి తీసుకుని రాజీపడినప్పుడు.. సదరు అభ్యర్థి క్యారెక్టర్ బాలేదంటూ ఉద్యోగానికి అనర్హుడిని చేయడానికి పోలీస్ బోర్డుకు ఎలాంటి హక్కు లేదని తేల్చిచెప్పింది. కేవలం విఫలమైన ప్రేమ బంధాన్ని సాకుగా చూపి ఉద్యోగం నిరాకరించడం పూర్తిగా అన్యాయమని కోర్టు పేర్కొంది. చివరికి సుప్రీంకోర్టు తెలంగాణ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇచ్చిన రద్దు ఉత్తర్వులను పూర్తిగా కొట్టివేసింది. సదరు అభ్యర్థిని వెంటనే విధుల్లోకి తీసుకుని, తదుపరి బ్యాచ్ కానిస్టేబుళ్లతో పాటు శిక్షణకు పంపాలని ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునరుద్ధరించింది.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు 'ఇండియా' కూటమి డిమాండ్..

కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో మొత్తం 25 ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు పాల్గొని భవిష్యత్తు వ్యూహాలపై చర్చించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న క్లిష్టమైన ఆర్థిక పరిస్థితులు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలపై చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కూటమి తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలను ఖర్గే ప్రకటించారు.

1. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో జరిగిన లోపాలు, 'ఓట్ల దోపిడీ' అంశాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని నిర్ణయించారు. ఈ లేఖను వీలైనంత త్వరగా ఆయనకు అందజేయనున్నారు. 2. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హయాంలోనే నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని.. దీనివల్ల లక్షలాది మంది యువత భవిష్యత్తు రోడ్డున పడిందని మండిపడ్డారు. ఇందుకు బాధ్యత వహిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేయాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. 3. దేశంలోని తీవ్ర ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు, రైతుల సమస్యలపై కూటమి తరఫున నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. 4. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇకపై ప్రతి రెండు నెలలకోసారి సమావేశం కావాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా తదుపరి కూటమి సమావేశాన్ని వచ్చే ఆగస్టులో హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కచ్చితమైన తేదీని త్వరలోనే ఖరారు చేస్తారు. 5. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపై నడవాలని నిర్ణయించాయి. ఇందుకోసం పార్లమెంట్ జరుగుతున్న ప్రతిరోజు ఉదయం లోక్‌సభ ప్రతిపక్ష నేత కార్యాలయంలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

మంగళవారం - 09 -జూన్ - 2026

# గోవాలో ఘోర పడవ ప్రమాదం

**– 23 మంది మృతి, 64 మంది గల్లంతు**

**– ధన వ్యామోహం, నిర్లక్ష్యం, మితిమీరిన ఉత్సాహం కలిపి సృష్టించిన మహా విషాదం**



గోవా, నేటి శుభోదయ ::: దేశాన్ని కలచివేసే విషాద ఘటన గోవాలో చోటుచేసుకుంది. పర్యాటకుల సందడితో కళకళలాడే గోవాలో ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్న ఓ పడవ ప్రమాదానికి గురై మునిగిపోవడంతో భారీ ప్రాణనష్టం సంభవించింది.ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 23 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించగా, 40 మందిని సురక్షితంగా రక్షించారు. మరో 64 మంది ఆచూకీ ఇంకా లభించకపోవడంతో గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి.సముద్రంలో జరిగిన ఈ ప్రమాదం స్థానికులను, పర్యాటకులను, అధికారులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఘటన జరిగిన వెంటనే కోస్ట్ గార్డ్, నౌకాదళం, విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలను వేగవంతం చేశాయి.సముద్ర అలలు, వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ గల్లంతైన వారిని గుర్తించేందుకు నిరంతరంగా శోధన కొనసాగుతోంది. ప్రాథమిక విచారణలో పడవ సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడమే ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. అధిక లాభాల కోసం పడవ యజమాని భద్రతా నిబంధనలను పక్కనపెట్టి ఎక్కువ మందిని ఎక్కించాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల సంఖ్యపై సరైన నియంత్రణ లేకపోవడం, భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వంటి అంశాలు ఈ విషాదానికి దారితీశాయని అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ ఘటనకు కేవలం యజమాని నిర్లక్ష్యమే కాకుండా ప్రజల మితిమీరిన ఉత్సాహం కూడా ఒక కారణమని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.పర్యాటక ప్రదేశాల్లో వినోదం కోసం అధిక సంఖ్యలో ఒకే పడవలో ప్రయాణించేందుకు ఆసక్తి చూపడం, భద్రతా సూచనలను పట్టించుకోకపోవడం వంటి అంశాలు ప్రమాద తీవ్రతను మరింత పెంచాయని చెబుతున్నారు.ఈ ఘటన మరోసారి పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాల అమలుపై ప్రశ్నలు లేవనెత్తింది.పడవల సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే ప్రయాణికులను అనుమతించడం, ప్రతి ఒక్కరికీ లైఫ్ జాకెట్లు అందించడం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం వంటి అంశాలు తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ కుటుంబ సభ్యుల కోసం ఎదురుచూస్తున్న బంధువుల ఆందోళన వర్ణనాతీతంగా మారింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ విషాదం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది.ధన వ్యామోహంతో భద్రతను నిర్లక్ష్యం చేయడం ఎంత ప్రమాదకరమో, అలాగే ప్రజలు కూడా ఉత్సాహంలో భద్రతా నియమాలను విస్మరించడం ఎంతటి మూల్యం చెల్లించాల్సి వస్తుందో గోవా పడవ ప్రమాదం మరోసారి గుర్తు చేసింది. ప్రాణాల కంటే లాభాలు, వినోదం ముఖ్యమనే భావన చివరికి ఎన్నో కుటుంబాలను విషాదంలోకి నెట్టింది.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థులు



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండలంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు చేరికలు (స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్) లో భాగంగా చట్టి, ఎర్రంపేట గ్రామంలో నిర్వహించిన( ఎన్రోల్మెంట్ డ్రైవ్) లో చట్టి గ్రామంలో ముగ్గురు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల నుండి ఎంపీపీ ఎస్ చట్టి పాఠశాలలో చేర్పించారు., అదేవిధంగా ఎంపీపీ ఎస్ ఎర్రంపేట పాఠశాలలో ఒక విద్యార్థినిని చేర్పించారు., గ్రామ సచివాలయం ఇచ్చిన 5 ప్లస్ విద్యార్థులు సంఖ్య 618 కాగా ఇప్పటికీ చింతూరు మండలంలో ఒకటవ తరగతిలో 635 మంది విద్యార్థులను చేర్పించడం జరిగింది, ఇందులో 571 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరగా కేవలం 64 మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేటు పాఠశాలలలో చేరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను (ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితంగా మూడు జతల యూనిఫామ్, బూట్లు, బెల్ట్ లు, మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా నోట్ బుక్స్ , తల్లికి వందనం, ఉచిత విద్య , డిజిటల్ విద్య, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే కృత్యాధార బోధన) ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా చేయడం జరిగింది.ఈ స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో చింతూరు మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఎస్ చట్టి ప్రధానోపాధ్యాయులు బి. ముత్తయ్య, ఎంపీపీ ఎస్ ఎర్రంపేట ప్రధానోపాధ్యాయులు పి.కిష్టయ్య, చట్టి ఉపాధ్యాయులు కె.తులసమ్మ, క్లస్టర్ సిఆర్పి ఎం రవి, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ పి శ్రీరాములు, చట్టి గ్రామస్తులు సయ్యద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో ఘనంగా 'క్రిక్11' క్రికెట్ టోర్నమెంట్

**-- విజేతలకు బహుమతుల ప్రదానం**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 08: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ధర్పల్లి మండల కేంద్రంలో 'పవర్ యూత్' ఆధ్వర్యంలో గత పది రోజులుగా అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించిన 'క్రిక్11 క్రికెట్ టోర్నమెంట్' సోమవారంతో విజయవంతంగా ముగిసింది.

ఈ టోర్నమెంట్‌లో మండల వ్యాప్తంగా ఉన్న సుమారు 25 జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాయి.

ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ సోమవారం జరిగిన హోరాహోరీ ఫైనల్ పోరులో '6 టీన్స్' మరియు 'పవర్ యూత్' జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన '6 టీన్స్' యూత్ జట్టు టోర్నమెంట్ విజేతగా (విన్నర్) నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. పవర్‌ఫుల్ ఆటతీరుతో ఆకట్టుకున్న 'పవర్ యూత్' జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలకు గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఎం.పీ.టీ.సీ శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు, రన్నరప్ జట్లకు బహుమతులు, మెమొంటోలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మమత రాజ్ కుమార్, అజయ్ చక్రపాణి, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, యువకులు పాల్గొని టోర్నమెంట్‌ను గ్రాండ్ సక్సెస్ చేశారు.

# సిరికొండ గ్రామసభలో అభివృద్ధి అంశాలపై చర్చ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి )జూన్ 08:సిరికొండలో ప్రత్యేక అధికారి నర్సయ్య, సర్పంచ్ సాయిచరణ్, ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు భవనాల నిర్మాణాలపై వాడివేడిగా చర్చించారు. అనంతరం జల రక్షణ, పచ్చదనం, పరిశుభ్రత, ఆరితడి పంటలు, ఇంకుడు గుంతలు, ా×= అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సిరికొండలో నిర్వహించిన గ్రామసభలో చేపట్టబోయే పలు నూతన భవనాల నిర్మాణ పనులపై ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల మధ్య సుదీర్ఘంగా, వాడివేడిగా చర్చ సాగింది. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.భవనాల నిర్మాణాలతో పాటు పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థిక వృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇందులో భాగంగా భూగర్భ జలాల పెంపునకు 'ఇంకుడు గుంతల' ప్రాధాన్యతను, నీటి వృధాను అరికట్టేందుకు 'జల రక్షణ' చర్యలను వివరించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపడంతో పాటు పరిశుభ్రతను పాటించి వ్యాధుల బారిన పడకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివరించారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే 'ఆరితడి పంటల' సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా ా×= (గ్రామీణ సంస్థాగత సంస్కరణలు) అంశాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చారు. ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ (ఎణజ) సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## భావితరాలకు ఉపయోగపడేలా

# గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

**: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు – రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకట్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా ఇవ్వాలి, పంటల భీమా, అమలు చేయాలి

**– అదనపు కలెక్టర్ కు సిపిఐ , జిల్లా రైతు సంఘం నేతల వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతు భరోసా వెంటనే ఇవ్వాలని, పంటల బీమా పథకం ఏర్పాటు చేసి తక్షణమే అమలు చేయాలని, పెరిగిన కాంప్లెక్స్ ధరలు తగ్గించాలి, యాప్ ద్వారా యూరియా ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలి, నకిలీ విత్తనాలు క్రిమసంహారక మందులు అరికట్టాలి, రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు అందించాలి, పంటలకు నష్టం కలిగించే కోతుల బెడదను అరికట్టి పంటలు కాపాడాలి, మొక్కజొన్న గోనే సంచులకు రైతులు తోలుకున్న ట్రాన్స్పోర్ట్ చార్జీలు వెంటనే చెల్లించాలి, మిగిలిన రైతు లకు రుణమాఫీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ,రాష్ట్ర నాయకులు ,మిడికంటి వెంకటరెడ్డి ,జిల్లా సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు , కూడిన, జిల్లా రైతు సంఘం బృందం ,సోమవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేసి ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదిక మీద వ్యవసాయ ప్రణాళికలను రూపొందించి పంటకాలంలో నష్టపోకుండా రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలగా ఆదుకోవాలని వారు కోరారు. భవిష్యత్తులో వాణిజ్య ఒప్పందాల వల్ల దేశ వ్యవసాయ రంగం దెబ్బతినే ప్రమాదం ఉందని అమెరికా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడి కంటి వెంకటరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 'శీనన్న వచ్చాకే దశాబ్దాల అభివృద్ధి సాధ్యమైంది'

**– పొన్నేకల్‌కు దక్కిన ప్రాధాన్యతను గుర్తించే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాం**

**ఇందిరమ్మ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణయాలే మమ్మల్ని కదిలించాయి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: దశాబ్దాలుగా మా ప్రాంతంలో జరగని అభివృద్ధి మంత్రి పొంగులేటి శీనన్న వచ్చిన తర్వాతే కళ్లముందు సాక్షాత్కరిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వడం, మా పొన్నేకల్ గ్రామంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మిస్తుండటమే ఇందుకు నిదర్శనం. మా గ్రామానికి, మా ప్రాంతానికి మంత్రి పొంగులేటి ఇస్తున్న ఈ ప్రత్యేక ప్రాధాన్యతను గుర్తించే మేమంతా కాంగ్రెస్ బాట పట్టామని పార్టీలో చేరిన పలువురు నేతలు పేర్కొన్నారు.సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం వేదికగా ఖమ్మం రూరల్ మండలంలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్, సీపీఎం సహా వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమానికి, పొంగులేటి అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పార్టీలో చేరారు. క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నేకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ చేరికల ప్రక్రియ విజయవంతంగా సాగింది.

– తరలివచ్చిన కుటుంబాలు కాంగ్రెస్ గూటికి చేరిన వారిలో రాయల సైదులు, మారపొంగు నరేష్, సిరిపల్లి లక్ష్మయ్య, గార్లపాటి ఉపేందర్, వరగాని ఉపేందర్ కుటుంబాలతో పాటు సుమారు 50 కుటుంబాల వారు ఉన్నారు. దశాబ్దాల వెనుకబాటుకు పొంగులేటి చొరవతోనే మోక్షం లభిస్తుందని నమ్మి, తమ గ్రామాభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యం చిన్ని కృష్ణారావు, ఖమ్మం రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రమణ, పొన్నేకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రవి, లింగా శ్రీనివాస్, గునిగంటి రమేష్, తేళ్లపూడి శ్రీనివాస్, వరగాని శ్రీనివాస్, కోట వెంకటేశ్వర్లు, పొన్నేకంటి ఉపేందర్, పెద్దపొంగు ఉపేందర్, మోరు రమేష్, మురకొండ వెంకటేశ్వర్లు, వరగాని నాగేశ్వరరావు, బొడ్డు హనుమంతు, కొత్తా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ వర్తించక గిరిజన రైతుల ఆందోళన.

**–తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట నిరసన ప్రదర్శన.**

**–సమస్య పరిష్కారం కాకుంటే పోరాటం ఉధృతం చేస్తాం.:భూక్యా వీరభద్రం.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ తమకు వర్తింపజేయకపోగా, వడ్డీ భారం పెంచి బ్యాంక్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తూ గిరిజన రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. మూలపోచారం, రాంనగర్ తండా, నెమలిపురి, రంగాపురం గ్రామాలకు చెందిన భారీ సంఖ్యలో గిరిజన రైతులు తిమ్మారావుపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తిమ్మారావుపేట సెంటర్ నుండి బ్యాంకు వరకు ర్యాలీగా బయలుదేరి ప్రదర్శన నిర్వహించారు. గతంలో పోడు భూమి హక్కు పత్రాల ఆధారంగా తీసుకున్న రూ. 25,000 రుణం, వడ్డీతో కలిసి ప్రస్తుతం రూ. లక్షకు పైగా పెరిగింది. అయితే, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ ఈ రైతులకు వర్తించలేదు. దీనికి తోడు బ్యాంకు అధికారులు రుణం చెల్లించాలంటూ రైతులపై తీవ్ర ఒత్తిడి తేవడంతో, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గిరిజన రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఈ సమస్యపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయి, గిరిజనులను విస్మరించడం సరికాదని ఆయన హెచ్చరించారు. సమస్య పరిష్కారం కాకపోతే దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం రైతులు బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన మేనేజర్, రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఫోన్ ద్వారా రీజనల్ మేనేజర్‌తో భూక్యా వీరభద్రం మాట్లాడి, వెంటనే రుణమాఫీ వర్తింపజేసి, రైతులకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, భూక్యా లక్ష్మ, ఇటికాల లెనిన్, రైతు సంఘం నాయకులు నండూరి శ్రీనివాసరావు, గుడ్ల వెంకటేశ్వర్లు, కొంగర సుధాకర్, మాడపాటి మల్లికార్జునరావు, వలపాల నరసింహారావుతో పాటు పోడు రైతులు బోడ రఘు, కోరం రాంమూర్తి, చీమల రాములమ్మ, ఇరప్ప భారతమ్మ, లాకావత్ రామీ, గూగుల్ హోలీ, రంగమ్మ, సమత, అచ్చమ్మ, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు లక్ష్యంగా కొత్త బోర్ల ప్రారంభం

**బీసీ, ఎస్టీ కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ చర్యలు**

**బోనకల్ గ్రామంలో మూడు బోర్లను ప్రారంభించిన సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ**




రాథోడ్, బోనకల్, జూన్ 8: గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు మంచినీటి బోర్లను సోమవారం గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు.గ్రామంలోని బీసీ కాలనీలో ఆళ్ల వెంకటేశ్వర్లు ఇంటి సమీపంలో ఒక బోరు, మోర్ల రాములు ఇంటి వద్ద మరో బోరు, ఎస్టీ కాలనీలో గుగులోత్ వరాలు ఇంటి సమీపంలో మరో బోరును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యంత ప్రాథమిక అవసరమని, గ్రామంలో ఎక్కడ నీటి కొరత తలెత్తినా వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని పేర్కొంటూ, గ్రామంలోని అన్ని కాలనీల్లో నీటి సమస్యలు లేకుండా చూడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి సౌకర్యాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులు ఈ బోర్ల ఏర్పాటుతో తమ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, తేలూరి రమేష్, నందమూరి సత్యనారాయణ, నాగేశ్వరరావు, వర్డ్ సభ్యులు.. పోటు వెంకటేశ్వర్లు, అంతటి శ్రీను, అంతటి సునీత, జరుపల లావణ్య, తాళ్లూరి జ్యోతి, షేక్ నౌషిన్, మరిదు శేషు, షేక్ మీరా సాహెబ్, ఓరుగు నరసింహారావు, జరపల శివకృష్ణ, షేక్ బాజీ, టైగర్ విజయ్, గుగులోతు స్వామి, గద్దె రామారావు, గంగుల త్రివేణి, జూపల్లి వీరమ్మ, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది నాయకులు, కాలనీ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి -- ఎంపీడీవో రమాదేవి

**ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ జ్యోతి కొండఉన్నత విద్య లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి.శుభ్రమైన పాఠశాలలే విద్యార్థుల విజయానికి బాటలు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై అధికారుల దృష్టి.పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి -- ఎంపీడీవో రమాదేవి**



రాథోడ్ , బోనకల్, జూన్ 8:విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అయిన ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని బోనకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రమాదేవి పేర్కొన్నారు. సోమవారం బోనకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండతో కలిసి ఆమె ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులతో వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన అధికారులు పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయిలు, మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై చర్చించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, పఠన సామర్థ్యాల పెంపుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.పాఠశాలలు కేవలం చదువు చెప్పే కేంద్రాలు మాత్రమే కాకుండా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతలను నేర్పించే ఆలయాలుగా ఉండాలని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, ఉపసర్పంచి బానోతు కొండ, పంచాయతీ వార్డు సభ్యులు.. మరిదు శేషు, అంతటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, అంతటి సునీత, షేక్ మీరా సాహెబ్, జరుపల లావణ్య, తాళ్లూరు జ్యోతి, షేక్ నౌషిన్, స్థానికులు టైగర్ విజయ్, షేక్ బాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## 39వ రోజుకు చేరుకున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**వేసవి వేడిని తగ్గిస్తూ సేవా భావంతో ముందుకు సాగుతున్న ఆర్యవైశ్య సంఘం**



రాథోడ్, బోనకల్, జూన్ 8: మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోనకల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం 39వ రోజుకు చేరుకుంది. గత 39 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. 39వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఖర్చులను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు బానోతు కొండ, రంగ జనార్దన్, కలవల లక్ష్మీనారాయణ (బాబు,) మండేపూడి మదన్, వెనిగోయిన వెంకటేశ్వరరావు లు భరించారు. ఈ కార్యక్రమాన్ని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ ప్రారంభించి మజ్జిగను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి కొండ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు చల్లదనాన్ని అందించే మజ్జిగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. శరీరంలో నీటి శాతాన్ని సమతుల్యం చేయడంలో, అలసటను తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో మజ్జిగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మండుతున్న ఎండల్లో మజ్జిగ తాగడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా రక్షణ లభిస్తుందని అన్నారు.సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు, దాతలు, యువతను వారు అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం సమాజంలోని అన్ని వర్గాలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, కార్మికులు, రైతులు, స్థానిక ప్రజలు ఈ మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని వినియోగించుకుంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో... తెల్లాకుల శ్రీనివాసరావు, పల్లజోతుల గోపి, కలవల నరసన్న, గద్దె రామారావు, తదితరులు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమం బోనకల్ మండలంలో ఆదర్శంగా నిలుస్తోంది.




## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**: సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సామాన్యుల గృహ అవసరాల కోసం వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై 29 రూ.లు పెంచటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కొంతకాలం క్రితమే ఒకేసారి 60 రూ.లు పెంచిన నరేంద్ర మోదీ ప్రభుత్వం మళ్ళీ 29 రూ.లు పెంచిన సామాన్యులపై పెనుభారం మోపిందన్నారు. అంతర్జాతీయంగా పెరగకపోయినా యుద్ధం సాకుతో మొత్తం 89 రూ.లు ఒక సిలిండర్‌పై పెంచటం గ్యాస్ కంపెనీలకు దోచి పెట్టటానికే అన్నారు. వెంటనే 89 రూ.ల పెంపును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచబోమని ప్రజల్ని నమ్మించిన బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన వెంటనే నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని, తాజాగా గ్యాస్ ధరలు పెంచిందని కొద్ది రోజుల్లోనే వంట గ్యాస్‌పై 25 రూ.లు పెంచే ప్రయత్నం చేస్తుందన్నారు. వాణిజ్య సిలిండర్‌పై ఈ కాలంలోనే 1300 రూ.లు పెంచి మొత్తం 3000 రూ.లు దాటించిన, ఫలితంగా అన్ని ఆహార పదార్థాల ధరలు, గ్యాస్ పెట్రో ఆధారిత రవాణా ఉత్పత్తి ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరేట్లకు లాభాలు కురిపిస్తూ, సామాన్యులకు కడగండ్లు కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనల సెగ తగిలిస్తామని హెచ్చరించారు.

## పంజాబ్ గడ్డ పద్దెనిమిదో డివిజన్లో

### ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి ఇందిరమ్మ చీరలు పంపిణీలో భాగంగాఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో చీరలను సోమవారం పంపిణీ చేయడంజరిగింది. పంజాబ్ గడ్డ 18వ డివిజన్లో ఉన్న మహిళలందరికీ చీరలు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులని కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ కోరారు. ఓల్డ్ ద్వారా మహిళలకి కాకుండా రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్క మహిళకి చీర పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18 డివిజన్ ఆర్పి స్వరూప డ్వాక్రా గ్రూప్ సభ్యు సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయవాద రక్షణ చట్టం అమలు చారిత్రాత్మకం

**- ఖమ్మం కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు**




ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: న్యాయవాదుల భద్రత, వృత్తి గౌరవ పరిరక్షణకు కీలకమైన న్యాయవాద రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. న్యాయవాదుల చిరకాల వాంఛగా ఉన్న ఈ చట్టం అమల్లోకి రావడం న్యాయ వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమానికి ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్లపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం అవసరం చాలా కాలంగా ఉందని, ఆ అవసరాన్ని గుర్తించి న్యాయవాద రక్షణ చట్టం అమలు దిశగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనీయులని పేర్కొన్నారు. ఈ చట్టం న్యాయవాదులకు భద్రత కల్పించడమే కాకుండా న్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంపొందిస్తుందని అన్నారు.అనంతరం పలువురు కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని న్యాయవాదులందరి తరఫున తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్, కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు కర్లపూడి శ్రీనివాసరావు, ఐత్తల బసవ పున్నయ్య, మలీదు నాగేశ్వరరావు, రాపూరి నరసింహారావు, ఏజీపీ రత్నాకర్, హేమంత్, కేవీఎన్ శాస్త్రి, మోజెస్ క్రిస్టఫర్, ఇమ్మడి లక్ష్మీనారాయణ ఎస్సీ రమణ, ఎస్.కె లతీఫ్ , శేషగిరి, మద్దెల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ గుప్తా, గురు కృష్ణ, కోటి, దానయ్య, శేఖర్, దోస్పల్ వెంకీయా, నరసింహారావు, రాకేష్ ,పాటు మహిళా న్యాయవాదులు జాలావతి, అవుల అనూరాధ, పద్మావతి, దేవరకొండ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఈరోజు కొబ్బరికాయ కొట్టి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళల సర్వతోముఖాభివృద్ధికి, వారి సాధికారతకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ ఉప సర్పంచ్ పల్లికొండ నవీన్ కార్యదర్శి సుమన్ కుందేళ్ళ శ్రీనివాస్ తాటిపల్లి గంగాధర్ బండారి నరేష్ దొప్పల రమేష్‌విడిసి (ఐకాణ) సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులు అమూల్య, వరుణ్ సంతోష్ లను ఆశీర్వదించిన బానోత్ మనీషా, లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో సోమవారం గ్రామంలో పుష్పాలంకరణ--పంచల వేడుకలో భాగంగా వేముల అమూల్య, వరుణ్ సంతోష్ ల కార్యక్రమానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ హాజరై అమూల్య, వరుణ్ సంతోష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులు దీవించి భవిష్యత్తులో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కౌన్సిలర్ దొంతుబోయిన వెంకటేశ్వరరావు, చిలక చిన్న కోటయ్య, కిరణ్, వైరా బీఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు అప్పం సురేష్, పాముల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ పూడిక తీత, డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించిన కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్





కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వల్ల నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలుసుకున్న కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను వెంటబెట్టుకుని స్వయంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు. ఆయన సూచనల మేరకు కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వర్షపు నీటి తొలగింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా మేయర్ గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే మేయర్ గణేష్ చొరవను గమనించిన స్థానికులు ఆయనను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, బాధ్యతాయుతమైన వ్యవహారశైలిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ గణేష్ వెంట కార్పొరేటర్స్ బండి నర్సింహా, దావుద్,దాసరి శ్రీనివాస్,52 వ డివిజన్ కార్యదర్శి ధరరాజ్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తున్న బీజేపీ

**- కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ, కార్మికుల నడ్డి విరుస్తున్న నరేంద్ర మోదీ**

**- ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్**




మణుగూరు, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని దీనిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని దీనికి సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో రాయల విక్రం అధ్యక్షతన ఏఐటీయూసీ మణుగూరు మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్లుగా విభజించి రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, దీనివలన కార్మికుల యొక్క ప్రయోజనాలు నాశనం అవుతాయని, ఈ దేశంలో అత్యధికంగా సంఘటిత ,సంఘటితేతరంగా కార్మికులు పనిచేస్తున్నారని వారి భవిష్యత్తు మీద కార్మిక వర్గం, మీద బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ అంబానీ, ఆదానీ ఇలాంటి వారికి కాంట్రాక్టులు కంట పెడుతూ సామాన్య లేదా మధ్య తరగతి ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారని వీటన్నింటికీ పూర్తిస్థాయి మెజారిటీ రావడం కారణం అన్నారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం సంఘటితమై పోరాటం కొనసాగించాలని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని మీరంతా దీనిలో భాగస్వామ్యమై ఎ ఐ టి యు సి బలోపేతానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం ధరలు పెంచమని నరేంద్ర మోదీ చెప్పి ఎన్నికల అయిపోగానే రాష్ట్ర దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారని ,ఇచ్చిన మాట ప్రకారం నరేంద్ర మోదీ లేరని, అందుకే ఈనెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కార్యాలయాల్లో ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎ ఐ టి యు సి సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోమహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గద్దల వెంకటేశ్వర్లు, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, మాజీ ఎంపీపీ ఎదారిరమేష్, ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ వేల్పుల మల్లికార్జున్, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు, ఇమామ్మద్దీన్, బొంతల సంపత్, ఆర్ టి సి మురళి, సిరి గద్దె సతీష్, ఎం. ఏ .రాజా, పసిడయ్య, కన్నెబోయిన ప్రసాద్, కోడిమల్ల సుజాత, ఆదర్ల రాములు, రాంబాబు, కార్యకర్తలు కణతల కోటయ్య , యాకూబ్ ,లింగస్వామి, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల ఘనత




(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 08:? సిరికొండలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు మాజీ విద్యార్థులు భారత సాయుధ దళాల్లో 'అగ్నివీర్ (జనరల్ డ్యూటీ)' విభాగంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.?2021–22 ఎస్.ఎస్.సి (ఎం.ఇ) బ్యాచ్‌కు చెందిన ఈ క్రింది విద్యార్థులు అగ్నివీర్‌లుగా ఎంపికై, దేశ సేవలో భాగస్వాములు కావడం మనందరికీ గర్వకారణం:?రాపర్తి విజయ్, తండ్రి: గంగాధర్ (నివాసం:న్యావనంది పెద్ద విక్రమ్, తండ్రి: నర్సింగ్ (నివాసం: పెద్దవాల్గోట్)ఈ విద్యార్థుల విజయం వారి కుటుంబ సభ్యులకే కాకుండా, పాఠశాలలోని ప్రస్తుత విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, పట్టుదల మరియు దేశభక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చని వీరు నిరూపించారు. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, "మన పాఠశాల విద్యార్థులు దేశ రక్షణ విభాగంలో అగ్నివీర్‌లుగా ఎంపిక కావడం చాలా గర్వంగా ఉంది. వీరు తమ భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని, దేశానికి ఉత్తమ సేవలను అందించాలని కోరుకుంటున్నాము. వీరి కృషి వెనుక ఉన్న వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు," అని తెలిపారు.పాఠశాల సిబ్బంది మరియు యాజమాన్యం ఎంపికైన విద్యార్థులకు వారి భవిష్యత్తు ప్రయత్నాల్లో విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

## ఎల్లమ్మ చెరువు కాలువల వెడల్పు కోసం

**వినతిపత్రం సమర్పించిన పాలకవర్గం**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 08:?సిరికొండ ఎల్లమ్మ చెరువుతో పాటు గ్రామంలోని ప్రధాన కాలువలు, వాగుల వెడల్పును పునరుద్ధరించాలని, ఆక్రమణలను తొలగించాలని కోరుతూ సిరికొండ గ్రామ పాలకవర్గం సోమవారం మండల రెవెన్యూ అధికారి (వీఆర్ఓ) గారికి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఎల్లమ్మ చెరువు కాలువల ఆక్రమణకు గురై వెడల్పు తగ్గడం వల్ల వర్షాకాలంలో వరద నీరు పొలాల్లోకి చేరి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి సర్వే నిర్వహించి, ఆక్రమణలు తొలగించి, పూడికతీత పనులు చేపట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయి చరణ్ , ఉపసర్పంచ్ గృహా శోభన్ వార్డు సభ్యులు మురళి,మరియు ప్రకాష్, గంగయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినేవాడు లేని అడవిరోదన భూకబ్జాలపై పోరాటం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 08:రావుట్ల అడవుల సరిహద్దులో, భూ కబ్జాల నుండి అడవిని కాపాడాలని కలెక్టర్ గారికి మరియు అటవీ శాఖ అధికారులకు విన్నపం. సిరికొండ మండలం రావుట్లగ్రామ ప్రాంతంలో జరుగుతున్న అడవుల సరిహద్దులపై స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్ గ్రామ ప్రజలు మరియు పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడవులను విచ్చలవిడిగా నరికేస్తూ, భూ కబ్జాలకు పాల్పడుతున్న శక్తుల నుండి అడవిని తక్షణమే రక్షించాలంటూ సర్పంచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా కలెక్టరేట్ ముట్టడి జిల్లా కలెక్టర్ గారికి మరియు అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఈరోజుకు గా వెళ్లి కాపాడుకోవాలని, ప్రజలు వెంటనే అడవిని భూకబ్జాదారుల కోరల నుండి అడవిని విడిపించి, పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు."అడవిని కాపాడుకుందాం" అంటూ "పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత" అని గుర్తు చేస్తూ అడవుల అంతర్భాగంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రావుట్ల అటవీ ప్రాంతానికి రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు

# ప్రమాదకరంగా చంద్రధన కల్వర్టు బిర్జి

**-శిథిలావస్థలో ఉన్న కల్వర్టు, భయాందోళనలో వాహనందారులు ,ప్రజలు**

**-నూతన కల్వర్టు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రజలు**



నేటిశుభోదయ:తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా,తలకొండపల్లి మండలం చంద్రధన, తలకొండపల్లి గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ కల్వర్టు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది.కల్వర్టుపై ఇరువైపులా ఉన్న రక్షణ దిమ్మెలు ధ్వంసం కాగా కల్వర్టు మధ్యలో కుంగి గుంతలు పడడంతో వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తలకొండపల్లి మండల కేంద్రం నుంచి చంద్రధన గ్రామానికి వెల్లేందుకు దాదాపు 40 సంవత్సరాల క్రితం ఈ కల్వర్టును నిర్మించారు. అయితే వర్షాకాలంలో లోలెవల్ కల్వర్టుపై వర్షాకాలం ఎగువ నుండి ఉధృతంగా వర్షం నీళ్లు ప్రవహించడంతో మోకాళ్లలోతు వరద నీరు ప్రవహించడం జరుగుతుంది.తలకొండపల్లి మండలం కేంద్రం నుంచి చంద్రధన మీదుగా ప్రయాణించవల్సిన వాహనాదారులు హర్యానాయక్ తండ,లక్ష్మీ తండా,జూలపల్లి, వెల్జాల్, అంతారం, చౌదర్పల్లి, గ్రామాలకు వెళ్లే ప్రజలు సుమారు 10కిలోమీటర్లమేర దూర ప్రయాణంతో రాకపోకలు కొనసాగిస్తున్నారు.ఈ కల్వర్టు దగ్గర ద్విచక్రవాహనంపై నుంచి వెళుతున్న క్రమంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి.ఈ సమస్యపై



చంద్రధన గ్రామ మాజీ సర్పంచి బక్కి కుమార్ ప్రభుత్వానికి ఎన్నో సార్లు తెలియజేసిన ఎవరూ పట్టించుకోవడం జరగలేదు. ప్రత్యామ్నాయంగా మరమ్మతులు నిర్వహించిన, కొద్దిరోజులే సులభంగా ప్రయాణం జరిగింది. అనంతరం ఏధావిధిగా కల్వర్టు ప్రమాదానికి గురి కావడం జరిగింది. ప్రభుత్వాలు మారినా ఈ కల్వర్టు మాత్రం శిథిలావస్థలోనే కొనసాగుతుంది.మార్గమధ్యలో కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ లోలెవల్ కల్వర్టును ఎత్తు పెంచి తమ సమస్యలను పరిష్కరించాలని వివిధ గ్రామాల ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.ఎత్తైన కల్వర్టు నిర్మించాలి.ప్రమాదకరంగా ఉన్న లో లెవల్ కల్వర్టును ఎత్తుగా నిర్మించేందుకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చెయ్యాలని, ఈ కల్వర్టు నుంచి సుమారు, వివిధ గ్రామాల ప్రజలు,గిరిజన తండాలకు సంబంధించిన ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు.కల్వర్టుకు ఇరువైపులా రక్షణ దిమ్మెలు ధ్వంసం అయ్యాయి. కల్వర్టు కుంగిపోవడంతో ప్రమాదం పొంచి ఉంది.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వర్షాకాలం రాకముందే వెంటనే స్పందించి,ఈ కల్వర్టు ను తొలగించి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి స్పందించి ఈ కల్వర్టు నిర్మాణానికి అవసరమయ్యే నిధులను మంజూరు చేయాలనీ వివిధ గ్రామాల ప్రజలు, గిరిజన తండావాసులు, కోరుతున్నారు.

# మండల నూతన ఎంపీడీవోను సన్మానించిన హర్యా నాయక్ తండా ప్రతినిధులు,

**-హర్యా నాయక్ తండాకు చెందిన పలు గ్రామ సమస్యలను పరిష్కరించాలని విన్నతి**



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సీతా రావమ్మ ని హర్యా నాయక్ తండాకు చెందిన ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎంపీడీవో తో హర్యా నాయక్ తండాకు చెందిన పలు గ్రామ సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలోని మౌలిక వసతుల కల్పన, పెండింగ్‌లో ఉన్న పనులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి నిధుల కేటాయింపులో మరియు పనుల వేగవంతానికి తగిన సహకారం అందించాలని వారు కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో ఎ, త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో హర్యా నాయక్ తండా ఉప సర్పంచ్ జరుప్లావత్ రమేష్, వార్డు సభ్యులు ఇస్లావత్ వెంకటేష్,ఇస్లావత్ పంతు, కేతావత్ దశరథం మరియు గ్రామ యువకులు నిరంజన్,చందు, కృష్ణ, నరేష్, పంతు తదితరులు పాల్గొన్నారు.....

# నేక్నాంపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించినందుకు హైడ్రాకు ధన్యవాదాలు




రాజేంద్ర నగర్,జూన్08(నేటి శుభోదయ):నేక్నాంపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించినందుకు గాను మణికొండ 127,128 డివిజన్ కాంగ్రెస్ నాయకులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ ను కలిసి డివిజన్ ప్రజల తరపున ధన్యవాదములు తెలిపారు.నెక్నంపూర్ చిన్న చెరువు వద్ద సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారు ప్రారంభించిన డ్రైనేజ్ డైవర్షన్ పనులను వారికి వివరించి చిన్న చెరువును కూడా సుందరీకరణ చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కస్తూరి నరేందర్ రాసిన వినతి పత్రాన్ని వారికి అందించడం జరిగిందన్నారు.అలాగే 127 డివిజన్ మణికొండ ఎల్లమ్మ చెరువు వద్దనున్న ప్రభుత్వ భూమిని కాపాడి ఫెన్సింగ్ వేయవలసిందిగా,తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జితేందర్,కిరణ్ కుమార్,మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ,పురుషోత్తం,మైనారిటీ నాయకుడు షేక్ హాజీ తదితరులు పాల్గొన్నారు

# పోలీసు కమిషనర్ కార్యాలయం నిజామాబాదు

**ప్రజావాణిలో 13 ఫిర్యాదులను స్వీకరించిన అదనపు డిసిపి**



చీనిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :నిజామాబాద్ ఇన్చార్జ్ పోలీస్ కమిషనర్,కామారెడ్డి జిల్లా ఎస్.పి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిజామాబాద్ అదనపు డీసీపీ(అడ్మిన్)ఎన్.శుభం ప్రకాష్ నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అదనపు డీసీపీ ఎన్.శుభం ప్రకాష్ తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# మసిగుండ్లపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట,సర్పంచ్ శ్రీశైలం యాదవ్

**-తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విన్నతి**



నేటిశుభోదయ: మిడ్జిల్ మండలం :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్ మండలం మసిగుండ్లపల్లి గ్రామంలోని ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం తరఫున అందిస్తున్నటువంటి ప్రోత్సాహకాలు గురించి వివరించి ప్రతి ఒకరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ సహాయ సహకారాలు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోద శ్రీశైలం యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, రాజేష్, దేవాలయ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తె.యు.న్యాయశాఖ అధ్యాపకురాలు డా.ఎం.నాగజ్యోతి మృతి పట్ల సంతాపం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :తెలంగాణ విశ్వవిద్యాలయం న్యాయశాఖ అధ్యాపకురాలు డా.ఎం.నాగజ్యోతి మృతికి సంతాపంగా సోమవారం యూనివర్సిటీ లా కళాశాలలో యూనివర్సిటీ అధ్యాపకులు,ఉద్యోగులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం.యాదగిరి మాట్లాడుతూ.... డా.నాగజ్యోతి 15 సంవత్సరాలకు పైగా న్యాయశాఖలో అంకితభావంతో సేవలందించారని,విద్యార్థులకు అత్యంత ఆప్తురాలైన అధ్యాపకురాలుగా పేరు సంపాదించు కున్నారని గుర్తుచేసుకున్నారు.లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్.కె.ప్రసన్న రాణి మాట్లాడుతూ....సమయపాలన,రికార్డుల నిర్వహణలో నిబద్ధత కలిగిన వ్యక్తిగా,సహోద్యోగులకు సహాయసహకారాలు అందించే వ్యక్తిగా ఆమె పేరు గాంచారని పేర్కొంటూ కన్నీటి పర్యంత మైనారు.న్యాయశాఖ అభివృద్ధికి,విద్యార్థుల సంక్షేమానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని,ఆమె సేవలు తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె లేని లోటును తట్టుకునే శక్తిని భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు,సన్నిహితులకు,శ్రేయోభిలాషులకు ప్రసాదించాలని అధ్యాపకులు భగవంతున్ని ప్రార్థిశీచారు.ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ యం.యాదగిరి,లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్.ప్రసన్న,యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య జి.రాంబాబు,ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఆరతి,అన్ని విభాగాల అధ్యాపకులు బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# “దోషులను కఠినంగా శిక్షించి ఎన్టీఆర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి”

**: కొల్లు వెంకటేశ్వర రావు**



కోదాడ, నేటి శుభోదయ :: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ.శే. నందమూరి తారకరామారావు విగ్రహానికి నల్లగొండ పట్టణంలో నిప్పు పెట్టి అవమానించిన ఘటనను తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణలో కరణం, మున్సుబు వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేసారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆనాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4.5 లక్షల రేషన్ కార్డుదారులకు నెల ఒక్కంటికి 25 కిలోల బియ్యాన్ని కిలో 2/-రూ.లకే అందించారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో వేలాదిమంది పేద రైతులకు భూమి పట్టాలు, 2 సెంట్ల చొప్పున 62 వేల పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేసారని చెప్పారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో అనేక ఎత్తిపోతల పథకాలను ప్రారంభించడమే కాక జిల్లా వ్యాప్తంగా 2లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించిన కృషివలుడు నందమూరి అని కొనియాడారు. ఎన్టీఆర్ బీసీలకు రిజర్వేషన్ కల్పించిన కారణంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేకమంది బీసీలు నాయకులుగా ఎదిగి ఈరోజు రాష్ట్రస్థాయిలో మంత్రులుగా ఉన్నారని తెలిపారు. ఇంతగా ఉమ్మడి రాష్ట్రంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాని అభివృద్ధి పరచిన, నల్లగొండ ఎమ్మెల్యేగా గెలిచిన, జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టడం క్షమించరాని నేరమని, దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొట్టే అసాంఘిక శక్తులను అణచి వేసి, తెలంగాణ వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలకు తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే వార్డు అభివృద్ధి సాధ్యం

**: లంక లక్ష్మీకాంత్ రెడ్డి**



వికారాబాద్ జూన్8నేటి శుభోదయ:వికారాబాద్ మున్సిపాలిటీ 22వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.సభలో వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా కృషి చేస్తామని లంక లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.



ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే వార్డు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర వెంటనే సవరించాలి

**ఏఐయుకేఎస్ డిమాండ్.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ : అఖిల భారత ఐక్య రైతు సంఘం అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కి రైతుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నారాయణ మాట్లాడుతూ....కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో వరి,ఇతర వ్యవసాయ పంటలకు భూయిష్టంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరలను వెంటనే సవరించాలని,స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరలు నిర్ణయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన డిఎపి,యూరియా ధరలు వెంటనే తగ్గించాలన్నారు.యూరియా సప్లై పై ఫోన్ యాప్ ను తొలగించాలనీ,సకాలంలో రైతులకు సరిపోయేంత యూరియాను అందించాలన్నారు.సబ్సిడీపై ద్వారా రైతులకు సరిపోయేంత విత్తనాలు అందజేయాలన్నారు.రైతు మరణిస్తే ఆ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియో కల్పించాలన్నారు.పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు.ఇకనైనా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు.కల్తీ విత్తనాలు,పురుగు మందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లో ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు పడాల శంకర్,గంగాధర్,వడ్డెన్న,సాయిలు,సీతారాం,బైన మల్లయ్య,దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 146 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 146 ఫిర్యాదులు అందాయి.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,భుజంగరావు,డీఆర్ఓ గీత,జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్,నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డా... వాకింగ్ ట్రాకా 31వ వార్డు ప్రజల ప్రశ్నకు సమాధానం ఎప్పుడు!



వికారాబాద్ జూన్ 8నేటి శుభోదయ:అన్ని వసతులు కలిగిన ప్రదేశం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా వాకింగ్ ట్రాక్ అభివృద్ధి ఎప్పుడుపట్టించుకొనీ అధికారులు, నాయకులు వికారాబాద్ పట్టణంలోని 31వ వార్డులో కే. రాజయ్య ఇంటి వెనుక ఉన్న మున్సిపల్ ఖాళీ స్థలం ప్రస్తుతం నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది. ఒకప్పుడు స్థానికులకు తాగునీరు అందించిన బావి ఉన్న ఈ ప్రదేశం, కాలక్రమేణా అభివృద్ధి అవకాశాలను కోల్పోయి చెత్త కుప్పల నిలయంగా మారిపోతోంది. ప్రజలకు ఉపయోగపడాల్సిన స్థలం నేడు డంపింగ్ యార్డుగా మారడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది.మిషన్ భగీరథ అమలులోకి వచ్చిన తరువాత బావి అవసరం తగ్గిపోవడంతో ఆ ప్రాంతం వినియోగం లేకుండా పోయింది. అయితే అప్పట్లో మాజీ కౌన్సిలర్ గాయత్రీ లక్ష్మణ్ చొరవతో బావి చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయడం, వాకింగ్ ట్రాక్ నిర్మించడం వంటి చర్యలు చేపట్టారు. కానీ ఆ పనులు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం, నిర్వహణ లోపించడం వల్ల మళ్లీ ఆ ప్రదేశం నిర్లక్ష్యానికి గురైంది.



ప్రస్తుతం ట్రాక్ అంతా గడ్డితో కప్పుకుపోయి, ప్రజలు ఉపయోగించలేని స్థితికి చేరుకుంది. అంతేకాకుండా కొందరు అక్కడ చెత్త వేయడంతో ప్రదేశం అస్వచ్ఛంగా మారుతోంది. దుర్వాసనలు, దోమలు, ఈగల సమస్యలు పెరిగే పరిస్థితి నెలకొంది. ఇది కేవలం పరిశుభ్రత సమస్య మాత్రమే కాకుండా ప్రజారోగ్యానికి కూడా ముప్పుగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఈ స్థలం పూర్తిస్థాయి చెత్త మైదానంగా మారిపోవడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే ప్రదేశాన్ని అభివృద్ధి చేస్తే మాత్రం 31వ వార్డు రూపురేఖలు మారిపోతాయని ప్రజలు చెబుతున్నారు. బావిని పూర్తిగా మూసివేసి, ఆధునిక సౌకర్యాలతో కూడిన మినీ వాకింగ్ పార్క్‌గా తీర్చిదిద్దాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే ఉన్న వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరించి, చిన్న చిన్న వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేస్తే యువత, మహిళలు, వృద్ధులు అందరూ ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ప్రతిరోజూ ఆరోగ్య పరిరక్షణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ వార్డులోనే నడక, వ్యాయామం చేసుకునే అవకాశం కలుగుతుంది.పార్క్‌లో పచ్చదనం పెంచి, మొక్కలు నాటితే పరిసరాల వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారుతుంది. చిన్నారులకు ఆడుకునే స్థలం, మహిళలకు సురక్షిత నడక మార్గం, వృద్ధులకు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ప్రజలందరికీ ఉపయోగపడే కమ్యూనిటీ కేంద్రంగా మారుతుంది. ప్రస్తుతం చెత్తతో నిండిపోతున్న స్థలం రేపు ఆరోగ్యాన్ని పెంపొందించే ప్రజా వేదికగా రూపాంతరం చెందే అవకాశం ఉంది.31వ వార్డు ప్రజల డిమాండ్ ఒక్కటే. నిర్లక్ష్యానికి గురైన ఈ మున్సిపల్ స్థలాన్ని వెంటనే అభివృద్ధి చేసి మినీ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్క్ సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకురావాలి. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం కోసం ఈ ప్రాజెక్టును అత్యవసరంగా చేపట్టాలని వారు కోరుతున్నారు. చెత్త కుప్పలుగా మారుతున్న స్థలాన్ని ప్రజల ఆరోగ్యానికి అంకితమైన మినీ పార్క్‌గా మార్చడం ద్వారా 31వ వార్డుకు ఒక కొత్త గుర్తింపు తీసుకురావాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చొరవతో ఈ కల నిజమవుతుందా, లేక మరోసారి నిర్లక్ష్యానికే పరిమితమవుతుందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 08:ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించేందుకు, అక్కడి ఉపాధ్యాయులందరూ అర్హత కలిగి, సమర్ధంగా బోధిస్తున్నారనే సందేశంతో – పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందుకు సాగుతోంది. ఈ స్ఫూర్తితో, సాయి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరుపుల గోవిందు, (రిటైర్డ్), కాంగ్రెస్ కో–ఆర్డినేటర్, మరియు డా. లీలా గోవిందు గారు పందిమడుగు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పోటీత్వం పెంచేందుకు 1వ, 2వ, 3వ బహుమతులుగా నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి స్వప్న గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ మాలావత్ గోవింద్, మాజీ సర్పంచ్ శ్రీ బుకియా ఎంజీ, ఎణా, ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ యువ నాయకులు మాలావత్ రవి, మాలావత్ రాములు నాయక్, మాలావత్ గంగ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు.ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్ లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని,ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు,ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పనులను పక్కాగా జరిపించాలని అన్నారు.కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్,సిబ్బంది సాత్విక్,విజయేందర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారులు ఉన్నారు.

## రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు

**అందుబాటులో 27,203 మెట్రిక్ టన్నుల యూరియా. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు. యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా,పారదర్శకంగా యూరియా పంపిణీ. కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :జిల్లాలో ఖరీఫ్ సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు.జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని,రాష్ట్రంలోని ఇతర అన్ని జిల్లాల కంటే నిజామాబాద్ జిల్లాలోనే అత్యధిక స్థాయిలో 27,203 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని,పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎరువులు అందేలా చూస్తామని అన్నారు.ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా,ఎరువులు పక్కదారి పట్టకుండా పారదర్శకమైన పంపిణీ కోసం యూరియా బుకింగ్ యాప్ దోహదపడుతోందని అన్నారు.ఈ యాప్ పనితీరును గమనించిన ఇతర రాష్ట్రాలు కూడా ఒక్క యూరియానే కాకుండా మిగతా అన్ని ఎరువులను కూడా బుకింగ్ యాప్ ద్వారానే రైతులకు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ యాప్ ద్వారా ఆయా మండలాల్లో ఏ డీలర్ వద్ద యూరియా అందుబాటులో ఉంది అనే సమచారం తెలుసుకునే వెసులుబాటు ఉందని,రైతులు సమీప డీలర్ల వద్ద పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు.అంతేకాకుండా ప్రతీ సొసైటీ వద్ద,ప్రతీ డీలర్ షాప్ లో ఎరువుల నిల్వల వివరాలను తెలియజేసేలా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.నకిలీ,నాసిరకం ఎరువులు,విత్తనాలకు ఆస్కారం లేకుండా మండల స్పెషల్ ఆఫీసర్లతో పాటు తహసిల్దార్లు,ఇతర అధికారులతో నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.రైతులు ఒకేసారి ఎరువులను కొనుగోలు చేసి అట్టిపెట్టుకోకుండా,తమ అవసరాలకు అనుగుణంగా దశల వారీగా ఎరువులు తీసుకోవాలని,మోతాదుకు మించి వాడవద్దని హితవు పలికారు.ఎరువుల దుకాణాలు,వివిధ సంస్థల ద్వారా యూరియా,ఇతర ఎరువులు కొనే రైతులకు వారి అంగీకారం లేకుండా వేరే ఏ రకమైన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు.యూరియా ఎరువులతో ముడిపెడుతూ ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని రైతులను బలవంతం చేస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శ్రమదానం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :ప్రజల భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సోమవారం నగరంలోని 41వ డివిజన్ వసంత్ నగర్ లో శ్రమదానం నిర్వహించారు.కలెక్టర్ తో పాటు నగర మేయర్ కూరగాయల ఉమారాణి,డిప్యూటి మేయర్ సల్మా తహా సీన్,కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు స్థానికులతో కలిసి పాల్గొన్నారు.మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాన్ని శ్రమదానంతో శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో శ్రమదానం అంశం



లేనప్పటికీ,పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములు చేయాలనే లక్ష్యంతో నిజామాబాద్ నగరంలో ప్రత్యేకంగా శ్రమదానం కారక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత,పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.ఖాళీ స్థలాలు కబ్జాకు గురి కాకుండా కాపాడుకోవాలని,తద్వారా ఆ స్థలాలను స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్కులు,వాకింగ్ ట్రాక్ తదితర వాటి కోసం వినియోగించుకునేలా తీర్చిదిద్దవచ్చని అన్నారు.ప్రస్తుతం శ్రమదానం చేసిన సుమారు 10 వేల చదరపు గజాల మున్సిపల్ స్థలాన్ని పరిరక్షించేందుకు సరిహద్దులను గుర్తిస్తూ బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,ఆహ్లాదాన్ని అందించేలా పూల మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పూజిత,స్థానిక ప్రజలు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**ఎంపీడీఓ పల్లి భాగ్యశ్రీ**



ఏన్కూర్, నేటి శుభోదయ::గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ పల్లి భాగ్యశ్రీ సూచించారు. సోమవారం మండలంలోని తిమ్మరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుగులోతు సుమలత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..... తాగునీటి సౌకర్యంతో పాటు వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా బ్లీచింగ్ చల్లించి దోమల నివారణకు కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎంపీడీఓ భాగ్యశ్రీ మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొంది శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ధర్మసోత్ రవి, జీపీఓ జర్పుల రమేష్, ఏఈఓ అశోక్, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ బిగాల ని పరామర్శించిన మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :ఇటీవల కారు ప్రమాదానికి గురైన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా గణేష్ బిగాల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రశాంత్ రెడ్డి,ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడడం సంతోషకర విషయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## గణేష్ బిగాల క్షేమం కోసం ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఇటీవల కారు ప్రమాదానికి గురైనప్పటికీ భగవంతుని కృప,ప్రజల ఆశీర్వాదాలతో క్షేమంగా బయటపడిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్‌లోని శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో,మాక్లూర్‌లోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి గణేష్ బిగాల ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు.అనంతరం శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....కారు ప్రమాదం నుంచి గణేష్ బిగాల సురక్షితంగా బయటపడటం సంతోషకర విషయమని,భగవంతుని ఆశీస్సులు,ప్రజల అభిమానంతో ఆయన మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నూడా మాజీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్,గాండ్ల లింగం,రమేష్ మాకు రావు,చింతకాయల రాజు,శివకుమార్,విఠల్,మధు,న్యాలం రమేష్,సన్నీ,మహేష్,నరేష్ గౌడ్,జింక,రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రామకృష్ణపై అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలి



తిరుమలాయపాలెం, జూన్ 08: శుభోదయ:జర్నలిస్ట్ రామకృష్ణపై నమోదు చేసిన అక్రమ కేసును తక్షణమే వెనక్కి తీసుకోవాలని జర్నలిస్టుల బృందం డిమాండ్ చేసింది. సోమవారం మండల కేంద్రంలో సమావేశమైన జర్నలిస్టులు, పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వాస్తవాలు రాస్తే అవాస్తవాలతో, ఆధారాలు లేని కేసులు మోపడం తగదు. ప్రశ్నించే జర్నలిస్టులపై పోలీసు అధికారులు కేసులు పెట్టడం మానుకోవాలి. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని జర్నలిస్టులు స్పష్టం చేశారు. రామకృష్ణకు ప్రెస్ క్లబ్ కమిటీ అన్ని విధాలా అండగా ఉంటుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి పప్పుల శ్రీను మాట్లాడుతూ సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధితుల సమాచారం మేరకు కథనాలు రాసినందుకే రామకృష్ణపై కక్షతో కేసు పెట్టారు. బెదిరించాడని, డబ్బులు డిమాండ్ చేశాడని ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలకు ఒక్క ఆధారమైనా పోలీసులు బయటపెట్టాలి. విచారణ లేకుండా నేరుగా కేసు నమోదు చేయడం పత్రికా స్వేచ్ఛపై దాడి. ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం పోలీసు వ్యవస్థకే మచ్చ అని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి. న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రెస్ క్లబ్‌లను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. అవసరమైతే న్యాయపోరాటం చేస్తాం అని పప్పుల శ్రీను తెలిపారు.సమావేశం లో స్థానిక, మండల జర్నలిస్టులు రామకృష్ణ, సుందర్, గాదరి బాబు, గోవిందు సురేష్, మేకల నాగరాజు, ఎలిమల్ల శ్రీను, గాదరి వెంకన్న, కూరపాటి విజయ్, పదముత్తం కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వన దర్శిని కార్యక్రమం నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ నాయకత్వంలో నిజామాబాద్ నార్త్ రేంజ్ సిబ్బంది సంయుక్తంగా సారంగాపూర్ అర్బన్ పార్కులో వనదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.ఎం.శ్రీ కేంద్రీయ విద్యాలయం,జెడ్.పి.హెచ్.ఎస్.మల్లారం విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.అటవీ సంరక్షణ కార్యకలాపాలు,వివిధ అటవీ పనులు,వాటి ప్రాముఖ్యతతో పాటు,చెట్లు,వన్యప్రాణులు,అడవుల పర్యావరణ ప్రాముఖ్యతపై సమాచారంతో సహా అడవుల గురించి విద్యార్థులు విలువైన జ్ఞానాన్ని పొందారు.పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో,జీవవైవిధ్యానికి మద్దతు ఇవ్వడంలో అడవుల పాత్రను కూడా వివరంగా వివరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు మరిన్ని చెట్లను నాటడానికి,పర్యావరణాన్ని పరిరక్షించడానికి,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి ప్రతిజ్ఞ చేశారు.అవగాహన కార్యక్రమాలలో భాగంగా సారంగాపూర్ అర్బన్ పార్కులో ప్లాస్టిక్ తొలగింపు కార్యక్రమం నిర్వహించబడింది.అలాగే పాల్గొన్నవారు మొక్కలకు నీరు పోశారు.పర్యావరణ పరిరక్షణ,భవిష్యత్ తరాల కోసం అడవులను రక్షించాల్సిన ప్రాముఖ్యత గురించి ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అటవీశాఖ అధికారులు తెలిపారు.



## గోలు తండా గ్రామపంచాయతీలో ప్రగతి- ప్రజా పాలన



తిరుమలాయపాలెం జూన్ 8 శుభోదయ:తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 వ రోజు ముగింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణోత్ సుజాత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిధిగా మండల తాసీల్దార్ విల్సన్ పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బాణోత్ సుజాత అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలను సవాళ్ళను ఎదుర్కొంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్న అని అన్నారు రానున్న వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు రైతులు పంట పొలాల్లో నిప్పు పెట్టవద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ .అగ్రికల్చర్ ఆఫీసర్ .వి ఆర్ వో జమ్మూ .లైన్ మాన్ సుధాకర్. ఉప సర్పంచ్. వార్డు సభ్యులు పాల్గొన్నారు గ్రామస్తులు . షేక్.కరీం.సయ్యద్.సైదా. బాణోత్ రమేష్. షేక్.నజీర్.రాజేష్. అంగన్వాడి టీచర్స్. తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ:సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్



రాజేంద్ర నగర్,జూన్08(నేటి శుభోదయ):సుల్తాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ మండలం ఎంపీడీపీఓ హాజరై వర్షాకాల సన్నద్ధత గురించి,సురక్షిత తాగు నీరు గురించి,ఘన వ్యర్థాల నిర్వహణ గురించి,జల సంరక్షణ–మన సంరక్షణ గురించి,మొక్కల పెంపకం వన మహోత్సవం గురించి,ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గురించి,వరద నిర్వాహన–భద్రత గురించిఈ పై అంశాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి,ఎస్సై,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి నవీద్ హైమద్,ఉప సర్పంచ్ దండు శివకుమార్,వార్డు సభ్యులు తెరుపల్లి మనీషా జనార్ధన్,ఎల్గని రాజు గౌడ్,పోతుల బల్వంత్ రెడ్డి,బ్యాగరి జగన్,శానమోని నర్సింగ్ ముదిరాజ్,తెరుపల్లి స్వప్న సిద్దయ్య,గోసుల సుమిత్ర మల్లికార్జున్,మహిళ మండలి వి.ఓ.ఈ.రమాదేవి,నాయకులు ఆగి రెడ్డి,ఈ.పాండు రెడ్డి,శివ కుమార్ గౌడ్,మైలారం రాజు,నీరటి సిద్దు,మైలారం అశోక్,మైలారం సిద్దు,మైలారం చింటూ,గ్రామ పెద్దలు,చిన్నలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి: మంద స్వామి ముదిరాజ్



శామీర్ పేట, జూన్ 8:మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట గోపాల్‌ను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకుడు మంద స్వామి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై ఆయనతో విస్తృతంగా చర్చించారు.మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు మంద స్వామి ముదిరాజ్ తెలిపారు. ముఖ్యంగా ఐదవ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతో పాటు వార్డుల వారీగా సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ వెంకట గోపాల్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

## బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం : బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :సోమవారం నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు జాబితా సర్వేనెంబర్ ప్రతి బూత్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమ ఆధీనంలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ సర్వే కొనసాగుతుందని దానిని అడ్డుకోవడానికి మనకు అనుకూలమైన ఓటర్లు పోకుండా చూసుకోవడానికి మన పార్టీ తరఫున ప్రతి బూత్ కు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించడం జరిగిందని,రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడానికి శిక్షకులను నియమించారని,నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి కొనగల మహేష్ నియమించడం జరిగిందని అన్నారు.ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు అమ్మ వెంచర్ లోని ఎస్ ఆర్ కే ఫంక్షన్ హాల్ లో నిజామాబాద్ అర్బన్ బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,మధ్యాహ్నం భోజనం అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రతి ఒక్క యూత్ లెవెల్ ఏజెంట్ తప్పనిసరిగా రావాలని బొబ్బిలి రామకృష్ణ అన్నారు.సర్వే పేరుతో ఓటర్లను తొలగిస్తే అది రాబోయే ఎన్నికల్లో మనకి నష్టం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు శిక్షణ శిబిరానికి వచ్చి అక్కడ పెద్దలు సూచించే సలహాలు సూచనలు విని సర్వేను పెట్టి లోపాలు జరగకుండా నిగాపెట్టే విధంగా ఉపయోగపడుతుందని బొబ్బిలి రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి విజయ పాల్ రెడ్డి సయ్యద్ సలీం కోశాధికారి సకినాల శివప్రసాద్,అధికార ప్రతినిధి మహమ్మద్ జియా,కో ఆప్షన్ మెంబర్ నరేంద్ర సింగ్,డిసిసి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు జిల్లెల రమేష్,బాత్నతే శంకర్,అవిన్ ధర్మారం,అర్షద్ పాషా,కార్యదర్శులు రాజు,స్వప్న,మీనా శర్మ సంతోష్,రాజు,ప్రవీణ్,సంతోష్,ఎక్జిక్యూటివ్ సభ్యులు సన్నీ గౌడ్,బసవ సాయి,రాజ్ గగన్,ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ ఘనంగా బొడ్రాయి మహారాజ్ 9వ వార్షికోత్సవం



నేటిశుభోదయ: తలకొండపల్లి:వెల్జాల్ గ్రామంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా బొడ్రాయి మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్పంచి వానరాశి రాములమ్మ ఆదేశంతో కొడుకు వానరాశి వెంకటేష్ ఆధ్వర్యంలో బొడ్రాయి మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.బొడ్రాయి మహారాజ్ ను ప్రతిష్టించి 9 సంవత్సరాలు కావడంతో సోమవారం బొడ్రాయి మహారాజ్ కి గ్రామ పెద్దలు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వానరాశి వెంకటేష్ మాట్లాడుతూ... బొడ్రాయి మహారాజ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,మృగశిర కార్తి ప్రారంభం అవుతున్న శుభ సందర్భంగా అన్నదాతల అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. వ్యవసాయం పండుగ తొలకరి పలకరింపు రైతులు,రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు. కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని సమృద్ధిగా వర్షాలు గురించి పుష్కలమైన పంటలు పండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాస్ మూర్తి, ఉప సర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, వార్డు సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

: మాజీ తాజా కార్పొరేటర్ కర్నాటి కృష్ణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు అని మాజీ తాజా కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పేర్కొన్నారు. సోమవారం 41వ డివిజన్ లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన వార్డు సభ లో డివిజన్ లోని ప్రధాన సమస్యలైన గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లకారం ప్రక్కన ఉన్న మేజర్ డ్రైన్ (పెద్ద వాగు) పూడిక ను మార్చి నెల గాని, ఏప్రియల్ లో తీయుట జరిగేది. కాని ఈ సంవత్సరం వర్షకాలం ప్రారంభమైన ఇంకా పూడిక తీయలేదు. వర్షాలు ఎక్కువ అయితే పోయిన సంవత్సారం కవిరాజ నగర్, జడ్ పి కాలనీ, తమ్మలగడ్డ బజార్, చెరువు బజార్ నివాస ప్రాంతాలలో వరదల వలన అనేక కుటుంబాల ఇండ్లలో నీరు చేరి ఆర్థికంగా శారీరకంగా నష్టపోతున్నారు అని తెలిపారు. ముఖ్యంగా కవిరాజునగర్, చెరువు బజార్ ప్రజలు చాల నష్టపోయారు . ఈ సంవత్సరం ఆ నష్టం జరగకుండా తక్షణం పూడిక తీయించాలని, స్థానిక ప్రజల సమక్షంలో 2 నెలల క్రితం అప్పటి మేయర్ చే శంఖుస్థాపన చేసిన అభివృద్ధి పనులు డివిజన్ బడ్జెట్,యుఐడిఎఫ్ నిధుల 40 లక్షల రూపాయల అంచనాలతో టెండర్ ద్వారా పనులు చేయుటకు వర్క్ ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్ ఇప్పటికి కంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ తీసుకొని పనులు ప్రారంభించ లేదు. తక్షణం ఈ పనులను చేయాలని , ఈ పనులు ముఖ్యంగా ప్రజల మౌలిక వసతులైన కాలువలు , కల్వర్టులు పనులు కాబట్టి వర్ష కాలం ప్రారంభమైనది కాబట్టి , తక్షణం ఈ పనులు కంట్రాక్టర్ తో చేయించాలని డివిజన్ సభ స్పెషల్ ఆఫీసర్ కి డివిజన్ మాజీ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ వినతి పత్రన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు చిన్ని, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ డివిజన్ ను ఒక రోల్డ్ మోడల్ గా తీర్చిదిద్దిన స్థానిక మాజీ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు కు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: 25వ డివిజన్ ప్రజల ప్రతి ఒక్క ఇంటి సమస్యను తన సమస్యగా భావించి మంచి చెడు కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తూ డివిజన్ లో కరోనా సమయంలో తను చేసిన సేవలు మరవలేనివని అలాగే రోడ్డు వెడల్పు , డ్రైనేజ్ సమస్యలు , బస్తీ దవాఖానా ఏర్పాటులో గ్రంథాలయం లో పుస్తకాల పంపిణీ , పార్క్ డెవలప్మెంట్ , డివిజన్ అభివృద్ధి విషయంలో తాను వంతు బాధ్యత వహించి కృషి చేసినందుకు , వృద్ధులకు , వికలాంగులకు , ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పించడంలో , పిల్లల విద్య ఆరోగ్య విషయంలో గాని , డబల్ బెడ్రూమ్ లు , ఇందిరమ్మ ఇల్లు రావడంలో ముఖ్యపాత్ర పోషించినందుకు ఇంతకాలం డివిజన్ ప్రజలకు చేసిన సేవలకు అభినందించి సన్మానించారు . ఈ సందర్భంగా గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డివిజన్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయి పేద మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉంటూ వారి సమస్యలను నా సమస్యగా భావించి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కులమతాలకు అతీతంగా సమన్వయ పరిపాలన అందించానని డివిజన్ ప్రజలే నాకు బలం వారే నాకు మార్గదర్శి అదర్శం . తెలిసి తెలవక డివిజన్లో ఎవరి మనసునైనా నొప్పించి ఉంటే మన్నించమని నేను ఎప్పటికీ మీ కుటుంబ సభ్యులు ఒకరినని అన్నారు . ఇంతకాలం కష్ట సుఖాలలో నావెంట ఉండి నన్ను ఆదరించినందుకు , సేవ చేసే అవకాశం కల్పించినందుకు డివిజన్ ప్రజలకు , నాయకులకు , కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వంజాకు లక్ష్మీనారాయణ , వ్యాపారస్తు సుంకర చిరంజీవి , సుధీర్ , ఉపాధ్యాయులు రావిరాల వెంకట్ , రిటైర్డ్ ఎంప్లాయ్ నారపు సత్యనారాయణ , నాగిరెడ్డి రాజేష్ , ముల్లపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీఎన్ఎస్ 2.0,ఈ-సాక్ష్య అమలుపై రాష్ట్ర డీజీపీ వీడియో కాన్ఫరెన్స్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి బిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించేందుకు సీసీటీఎన్ఎస్ 2.0 (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్),ఈ-సాక్ష్య అమలుపై రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి.ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు,జిల్లాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా నేరాలు,నేరస్తుల సమాచారాన్ని వేగవంతంగా నమోదు చేయడం,దర్యాప్తు ప్రక్రియను డిజిటలైజ్ చేయడం,ప్రజలకు అందించే సేవలను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా మార్చడంపై డీజీపీ దిశానిర్దేశం చేశారు.అలాగే ఈ-సాక్ష్య వ్యవస్థ ద్వారా నేర సంఘటనలకు సంబంధించిన డిజిటల్ ఆధారాలను సేకరించడం, భద్రపరచడం, కోర్టు విచారణల్లో సమర్పించే విధానాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు ఈ వ్యవస్థల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండి,క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.పోలీసు వ్యవస్థను ఆధునీకరించడం,దర్యాప్తు నాణ్యతను పెంపొందించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని డీజీపీ సూచించారు. సమావేశంలో అధికారులు నుంచి అమలు పురోగతిపై వివరాలు తెలుసుకుని, అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో నిజామాబాద్ జిల్లా నుండి అదనపు డీసీపీ ఎస్.శుభం ప్రకాష్ , నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీ లు ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, మస్తాన్ అలీ, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,మల్లేష్, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య, పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ వీరయ్య,సి.ఐ లు,ఎస్ఐ లు,ఐ.టి కోర్ సిబ్బంది,స్టేషన్ రైటర్స్,స్టేషన్ టెక్నీషన్స్ తదితరులు పాల్గొన్నారు.




# నదీజలాల పంపిణీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తాం

: ఎం పి వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, కొత్తగూడెం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై తమ పార్టీ పార్లమెంటులో లేవనెత్తి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువ ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదాసీనత వల్ల జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల కోసం సంసిద్ధులై విద్యార్థులు,యువత కోసం బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి రూపొందించిన ఈ-క్లాస్ యాప్ ప్రారంభోత్సవానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగూడెం క్లబ్ హాలులో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, గోదావరి-కావేరి అనుసంధానం జరిగినట్లయితే,అది తెలంగాణ భూభాగం నుంచే జరుగాలని బీఆర్ఎస్ అధినేత



కల్వకుంట్ల చంద్రశేఖర రావు గతంలోనే స్పష్టం చేయడాన్ని గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి పెంచి నదీజలాలను అక్రమంగా తరలించుకుపోయే కుట్రలు, కుయుక్తులు,ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఉదాసీనత గురించి మాజీ మంత్రి హరీష్ రావు




వివరించారన్నారు.కృష్ణా, గోదావరి నీళ్ల పంపిణీలో తెలంగాణకు అన్యాయాలను అరికట్టాల్సిందిగా పార్లమెంటులో దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలతో కలిసి లేవనెత్తుతామని, కేసీఆర్ మార్గదర్శకంలో ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేస్తామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో,జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడంలో కాంగ్రెస్,బీజేపీల నుంచి గెలిచిన 16 మంది లోకసభ సభ్యులు విఫలం చెందారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.యువత కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారని చెప్పడానికి మొన్న కాంగ్రెస్ జనతా పార్టీ ఆధ్వర్యాన ఢిల్లీలో జరిగిన ప్రదర్శనయే ప్రబల నిదర్శనమని,సోషల్ మీడియాలో ఆ పార్టీని 20 కోట్ల అనుసరిస్తుండడాన్ని తక్కువ అంచనా వేయకూడదన్నారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ కు 100 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని, దీనిని డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటు ఈ మార్గాన్ని భద్రాచలం మీదుగా బస్తర్,మల్కాన్ గిరిలో వరకు విస్తరించాల్సిన అవసరాన్ని బీఆర్ఎస్ కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.అదేవిధంగా ఖమ్మం-కొత్తగూడెం-పాల్వంచ-భద్రాచలం మీదుగా ఉన్న రోడ్డును 4 లైన్లుగా గ్రీన్ ఫీల్డ్,ఒడిషా రాష్ట్రం వరకు అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని పార్లమెంటులో తాను ప్రస్తావించానన్నారు.బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రక్రియ త్వరలో మొదలవుతుందని, గ్రామ,మండల, జిల్లా కమిటీల ఏర్పాటు జరుగుతుందని,యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తప్పుడు విధానాలను ఎండగట్టేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ రెండేళ్ల పాలన చూసి విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ ను తిరిగి గెలిపించేందుకు ఎదురుచూస్తున్నారని, అసెంబ్లీ సీట్లు 119 ఉన్నా,179కి పెరిగినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రాకేష్ రెడ్డి చక్కగా రూపొందించిన ఈ యాప్ ను సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో ఉన్నతంగా ఎదగాల్సిందిగా ఎంపీ వద్దిరాజు యువతను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు దిండిగల రాజేందర్,మానే రామకృష్ణ,కాపు సీతామహాలక్ష్మి,వనమా రాఘవ,సింధూ తపస్వి,అనుదీప్,వేల్పుల దామోదర్,రాజు గౌడ్, మల్లెల రవిచంద్ర, సత్యనారాయణ నాయక్, బోయినపల్లి సుధాకర్ రావు, రాంబాబు,భండారి రుక్మేందర్, ప్రసాద్,దారా బాబు,వేజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు."జై తెలంగాణ జై జై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలు హోరెత్తాయి.



## మండల కేంద్రంలో ప్రజా పాలన 99 రోజుల ముగింపు సమావేశం



తిరుమలాయపాలెం/ జూన్ 8 / శుభోదయ:అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు: స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ సర్పంచ్ సుజాత అధ్యక్షతన ప్రజాప్రతినిధులు, సర్వశాఖల అధికారుల సమన్వయ మహాసభ ప్రభుత్వ సంక్షేమ పథకాల సంపూర్ణ అమలు, సమగ్ర మౌలిక వసతుల కల్పన ద్వారా తిరుమలాయపాలెం గ్రామాన్ని జిల్లాలోనే అగ్రగామి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యమని అధికారులు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' ముగింపు ముఖ్యాంశాలపై సోమవారం తిరుమలాయపాలెం వేదికగా అత్యంత కీలకమైన గ్రామసభ జరిగింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సభకు తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే పలు చారిత్రాత్మక తీర్మానాలను ఆమోదించారు.అభివృద్ధికి సరికొత్త మైలురాయి...ఈ సందర్భంగా స్పెషల్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ.. గత మార్చి 6వ తేదీ నుండి ఈనెల 10వ తేదీ వరకు సుదీర్ఘంగా సాగిన 99 రోజుల ప్రణాళిక తిరుమలాయపాలెం గ్రామ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. "గత ప్రజాదర్బార్ వేదికగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా, పారదర్శకంగా పరిశీలించాం. ఇందులో భాగంగానే ప్రాథమికంగా 'ఇందిరమ్మ ఇళ్లను' మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా గృహాన్ని నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం" అని ఆయన స్పష్టం చేశారు.గ్రామ సమగ్రాభివృద్ధి కోసం ప్రజలు ఇచ్చిన సూచనలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు:తాగునీరు ఉ డ్రైనేజ్: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.రహదారులు ఉ విద్యుత్: అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఆధునీకరణ.వ్యవసాయం ఉ ఇరిగేషన్: సాగునీటి కాలువల పునరుద్ధరణ, రైతులకు సకాలంలో ప్రభుత్వ సాయం అందజేత.ఒకే వేదికపై అన్ని శాఖల ఉన్నతాధికారులు:ఈ ముగింపు సభ ప్రత్యేకత ఏంటంటే.. గ్రామ సమస్యలను స్పాట్ లోనే పరిష్కరించడానికి పంచాయతీరాజ్, వ్యవసాయ, ఇరిగేషన్, హౌసింగ్ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు ఒకే వేదికపైకి వచ్చి ప్రజలతో నేరుగా చర్చించారు. గ్రామ ప్రణాళిక లక్ష్యంగా సాగిన ఈ సమావేశం విజయవంతం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గ్రామ సర్పంచ్ దారావత్ సుజాత నరసింహారావు పంచాయతీ కార్యదర్శి రమేష్ వార్డు సభ్యులు వార నాగరాజు లింగంపల్లి సురేష్ భవాని నేలమరి రాము మాచర్ల నాగజ్యోతి కొమ్ము శ్రీను ఏఎస్ఎం నాగలక్ష్మి వివో ఏలు సామినేని కరుణ కొమ్ము నాగమణి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## న్యాయకళ విధులు నిర్వహించి రెండేళ్లయినా అందని బకాయిలు

కలెక్టరేట్లో ఫొటోగ్రాఫర్ల ఆందోళన



మంథని/మంచిర్యాల, జూన్-08,నేటి శుభోదయ:పార్లమెంట్ ఎన్నికల విధుల్లో రాత్రింబవళ్లు శ్రమించి పనిచేసిన ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని, రెండేళ్లు గడుస్తున్నా తమకు రావాల్సిన బకాయిలను చెల్లించకపోవడం అన్యాయమని మంచిర్యాల నియోజకవర్గ ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ?ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములును అసోసియేషన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.రూ. 4 లక్షల బిల్లులు పెండింగ్.. ఆర్థిక ఇబ్బందుల్లో బాధితులు ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సమయంలో నిబంధనల ప్రకారం నియోజకవర్గ వ్యాప్తంగా తాము ఎన్నికల విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించామని గుర్తుచేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసి రెండు సంవత్సరాలు దాటిపోతున్నప్పటికీ, తాము చేసిన పనికి సంబంధించిన పూర్తి పారితోషికాన్ని అధికారులు ఇప్పటివరకు విడుదల చేయలేదని మండిపడ్డారు.?మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు వీడియో, ఫొటోగ్రాఫర్లకు కలిపి ఇంకా సుమారు రూ. 4 లక్షల రూపాయల బకాయిలు రావాల్సి ఉందన్నారు. నమ్ముకున్న వృత్తిని పక్కనబెట్టి ప్రభుత్వ ఎన్నికల విధుల్లో పాల్గొంటే, ఇంతకాలం బిల్లులు ఇవ్వకపోవడం వల్ల తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్పందించి న్యాయం చేయాలిఎన్నికలసాటి వృత్తిదారులమైన తమపై ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, పెండింగ్లో ఉన్న నాలుగు లక్షల రూపాయల ఎన్నికల బకాయి బిల్లులను తక్షణమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు అడిషనల్ కలెక్టర్ను వేడుకున్నారు.

దీనిపై అడిషనల్ కలెక్టర్ వి. రాములు సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యను పరిశీలించి త్వరలోనే బకాయిలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ ప్రతినిధులు జక్కుల రాజు, కుమారస్వామి, పరమేష్, మల్లేష్, శ్రీనివాస్,ఉలువురు ఫొటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతి పత్రం

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోమవారం పలు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను అందజేశారు. ఎదులాపురం పాత పంచాయతీలో ప్రధాన సమస్యగా ఉన్న ఇండ్ల స్థలాలను పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ జరిగిన నష్టాన్ని కులం కుశంగా వివరించారు. ఈ సందర్భంగా 28, 29, 30, 31, 32 వార్డుల్లో మిషన్ భగీరథ పైపులైన్లు ఏర్పాటు చేయించాలని కోరారు. అలాగే వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతంలోని విద్యుత్ లైన్లను ఫ్రీ-ఫేజ్ మార్చాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ క్రాస్ రోడ్ నుంచి ఎదులాపురం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా వరంగల్ క్రాస్ రోడ్ లోని శ్రీరామనగర్ ప్రాంతాన్ని వరద ముంపు నుంచి రక్షించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. రెవెన్యూ పాత మ్యాప్ ప్రకారం కాలువ ఆక్రమణకు గురైందని, దానిని వెంటనే తొలగించి కాలువను పునరుద్ధరించాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :డీజీపీ సి వి ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, వారి తనయుడు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ ఎమ్. రవికుమార్ యాదవ్ వారిని శాలువా తో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## సంగాయిపల్లిలో వ్యక్తి మృతి, స్థలం లేకపోవడంతో అంత్యక్రియలకు ఇబ్బందులు

-గ్రామంలోని గ్రామ కంఠం భూమిలో, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని,కోరిన ప్రజలు



నేటిశుభోదయ: తలకొండపల్లి: గ్రామకంఠం, భూమి. మరియు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.సోమవారం సంగాయిపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల తిరుపతయ్య ,45 సంవత్సరాలు అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది.అతనికి సొంత భూమి, స్థలం లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామంలో స్థలం లేకపోవడంతో ఆ కుటుంబంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.రాంపూర్ గ్రామపంచాయతీలో స్మశాన వాటిక ఉన్న మా రాంపూర్ గ్రామానికి సంగాయిపల్లిలో



మృతిచెందిన వారి శవాలను తమ స్మశాన వాటికలోకి దేనిద్దని తెలపడం జరిగింది.సంగాయిపల్లి లో గ్రామ కంఠం భూమి ఉన్న సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు, గ్రామ కంఠం భూమిపై అధికారులకు తెలియజేసిన ఆ సమస్య పరిష్కరిస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు కాలయాపన చేస్తున్నారు.తక్షణమే మా గ్రామంలో గ్రామ కంఠ భూమిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేయడం జరిగింది.

# ప్రభుత్వ భూములను కాజేసిన వారిపై ఉక్కుపాదం

**– బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ అధికారులే భూదందాలకు పాల్పడ్డారు– ఇందిరమ్మ ఇళ్ల స్థలపరిశీలనలో వెలుగు చూసిన భూదందా– హౌసింగ్ బోర్డు భూములను కాజేసిన డిప్యూటీ కలెక్టర్ రామునాయిక్ సస్పెన్షన్– సహకరించిన ఉద్యోగుల్లో ఒకరు డిస్మిస్, మరొకరు సస్పెన్షన్– అక్రమ సేల్ డీడ్‌ల రద్దుకు మంత్రి పొంగులేటి ఆదేశం**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులే కంచె చేను మేసినట్లుగా ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని అటువంటి వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను అంగుళం కూడా ఆక్రమించేందుకు ప్రయత్నించినా, అలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించినా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే వాటిని దోచుకునే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న రాము నాయిక్, 2013 నుంచి 2018 వరకు డిప్యూటేషన్‌పై హౌసింగ్ బోర్డులో ల్యాండ్ అక్విషన్ ఆఫీసర్ (ఎల్.ఎ.ఓ) గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సమయంలో అనేక భూ దందాలకు, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు ప్రాధమికంగా నిర్ధారణ కావడంతో తక్షణమే రామునాయిక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. హైదరాబాద్, క్యూర్ పరిధిలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల గుర్తింపు కోసం హౌసింగ్ బోర్డు భూములను పరిశీలిస్తున్న సమయంలో రాము నాయిక్ భూలీలలు బయటకు వచ్చాయని తెలిపారు. బహిరంగ మార్కెట్లో గజం రెండు లక్షల రూపాయిలకుపైగా విలువ చేసే హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయిక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు బయటపడింది. దీనిపై లోతైన విచారణ జరుపగా రాము నాయిక్ భూదందాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. రామునాయిక్ హౌసింగ్ బోర్డు ఎల్.ఎ.ఓగా గతంలో హౌసింగ్ బోర్డులో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసి ఉద్యోగం నుంచి తొలగింపబడిన ఇఫ్తాకర్ అహ్మద్ భార్య సుబియా సుల్తానా పేరిట ఈ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు డబ్బులు కూడా నేటి వరకు బోర్డుకు జమకాలేదు. ఈ భూమికి సంబంధించిన పత్రాలను బోర్డు అనుమతులను పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసిన నాటి చార్మినార్ సబ్ రిజిస్ట్రార్‌పై కూడా విచారణకు ఆదేశించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇదిలాఉండగా కాలక్రమంలో 2025 ఏప్రిల్‌లో ఈ భూమిని సుబియా సుల్తానా మరొకరికి విక్రయించారు. ఈ మొత్తం వ్యవహారంపై కూడా ప్రభుత్వ పరంగా తగు విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. తీగలాగితే డొంక కదిలినట్లుగా రాము నాయిక్ అక్రమాలు ఒక్కొక్కటి బయటపడ్డాయని తెలిపారు. రాము నాయిక్ భూ దందాలకు సంబంధించి 2017 నుంచి పలు కేసులు ఉన్నాయని, అప్పట్లో బీఆర్ఎస్ పాలకులు, అధికారులు స్పందించలేదని మంత్రి తెలిపారు. విజయనగర్ కాలనీలో 400 చదరపు గజాలు, తుల్జాగూడలో 22 చదరపు గజాలు, లక్ష్మిగూడలో 130 చదరపు గజాలు, మహబూబ్ గంజ్‌లో 497 చదరపు గజాల స్థలాలను రామునాయిక్ పలువురి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని వీటిపై ఇప్పటికే లోతైన విచారణ జరుపుతున్నామని తెలిపారు. ఈ కేసులలో సబ్ రిజిస్ట్రార్ల పాత్రపైనా కూడా విచారణ జరపాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీని ఆదేశించామని తెలిపారు. ప్రభుత్వ అధికారిగా అక్రమాలకు పాల్పడిన రామునాయిక్‌ను తక్షణమే సస్పెండ్ చేశామని, యుద్ద ప్రాతిపదికన విచారణ పూర్తి చేసి అన్ని ఆధారాలను నిర్ధారించిన తర్వాత శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తామని ప్రకటించారు. రాము నాయిక్ భూ అక్రమాలకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్




రిటైర్మెంట్ మరో పది సంవత్సరాలు ఉండగానే విధుల నుంచి శాశ్వతంగా తొలగించామని, మరో సూపరింటెండెంట్ బోనా నాయిక్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వ్యక్తులే వాటిని దోచుకునే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రభుత్వ భూములపై కన్నేసిన వారెవ్వరినీ వదిలిపెట్టం. వారు ఎంతటి హోదాలో ఉన్నా, ఎంతటి పలుకుబడి కలిగి ఉన్నా చట్టం ముందు అందరూ సమానమే. ప్రజల ఆస్తులను కబ్జా చేయాలనే దురాలోచనతో వ్యవహరించే వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగి అనే పేరుతో అక్రమాలకు పాల్పడితే శిక్ష మరింత కఠినంగా ఉంటుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు, నకిలీ పత్రాలు సృష్టించేందుకు లేదా అధికార దుర్వినియోగానికి పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రభుత్వ భూములను కొల్లగొట్టే అధికారులకు ప్రభుత్వ సేవలో కొనసాగే అర్హత లేదు. ఇలాంటి వారిని గుర్తించి శాశ్వతంగా తొలగించే దిశగా చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆస్తులను దోచుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించేది లేదు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజల ఆస్తులను కాపాడటం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. భూ కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, అధికార దుర్వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, తప్పు చేసిన వారెవరైనా చట్ట ప్రకారం కఠిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎనిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదల– రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు. అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, కృష్ణ అరెస్టు పట్ల ఖండన..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని సోమ వారం రోజు ఉదయం ఎం.సి.పి.ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ నడిగడ్డ తాండ లోని తన ఇంటి వద్ద ముందస్తు పేరుతో మియాపూర్ పోలీసులు అరెస్టు చేయడాన్ని, సిపిఎం శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణ ని శాంతినగర్ లోని తన ఇంటి వద్ద నుండి చందనగర్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధికి తరలించడాన్నీ ఎం.సి.పి.ఐ (యు) హైదరాబాద్ నగర్ గ్రేటర్ కమిటీ నాయకులు మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, వై. రాంబాబు తీవ్రంగా ఖండించారు. శేర్లింగంపల్లి మండల పరిధిలోని అనేక ప్రయాస సమస్యల మీద పోరాటాల నిర్వహిస్తున్న వామపక్ష కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుషత్వాన్ని చాటడం హేమమైన చర్యగా భావించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజా ప్రభుత్వమైతే ప్రజల కోసం పోరాడే వారిపై ఇలాంటి అరెస్టు కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సభబని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ కృషి చేస్తున్నారు. ఇతను సోమ వారం రోజు మియాపూర్ లో జరుగు ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి ప్రభుత్వం దృష్టిని ఎక్కడ ఆకర్షిస్తాడో అన్న అక్కసుతోనే అరెస్టు చేశారని ఎం.సి.పి.ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ అభిప్రాయపడుతూ, దశరథ్ నాయక్, కృష్ణ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ :::ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నూతనంగా నిర్మించిన ఈఆర్‌వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్‌కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే : నిశ్శబ్ద లక్షణాల నుంచి స్కార్లెస్ చికిత్స వరకు డా. సుబోధ్ రాజు..

డైరెక్టర్ హెచ్ వో డి,
న్యూరోసర్జరీ, ఏ ఐ జి హాస్పిటల్స్ గ్రూప్..



గచ్చిబౌలి నేటి శుభోదయ .. ప్రతి సంవత్సరం జూన్ 8వ తేదీన నిర్వహించే వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది మెదడు కట్టుకు ప్రారంభ గుర్తింపు, సకాలంలో రోగనిర్ధారణ మరియు అధునాతన చికిత్స అత్యంత కీలకం. భారతదేశంలో మెదడు మరియు సెంట్రల్ నెర్వస్ సిస్టమ్ ట్యూమర్ల భారం క్రమంగా పెరుగుతోంది. గ్లోబో కాన్ 2022 అంచనాల ప్రకారం, భారతదేశంలో 32,000కి పైగా కొత్త మెదడు, సి ఎన్ ఎస్ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి మరియు సుమారు 28,000 మరణాలు సంభవించాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలో మొత్తం క్యాన్సర్ భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల అవగాహన మరియు ప్రత్యేక చికిత్సకు ప్రాప్యత మరింత ముఖ్యం అవుతోంది. మెదడు ట్యూమర్లు అన్ని వయసుల వారినీ ప్రభావితం చేయవచ్చు. అవి సౌమ్య (బెనైన్) లేదా ప్రాణాంతక (మాలిగ్నెంట్) కావచ్చు, నెమ్మదిగా పెరిగేవి లేదా వేగంగా వ్యాపించేవి కావచ్చు. కానీ సౌమ్య ట్యూమర్ కూడా మెదడులోని కీలక ప్రాంతాలపై ఒత్తిడి చేస్తే ప్రమాదకరం కావచ్చు. ప్రధాన సవాలు ప్రారంభ లక్షణాలు తరచుగా స్ట్రెస్, మైగ్రేన్, వయసు సంబంధిత సమస్యలు లేదా జీవనశైలి వల్ల వచ్చే అలసటగా తప్పుగా భావించి విస్మరించబడతాయి. ఎప్పుడూ విస్మరించకూడని రెడ్ ఫ్లాగ్స్ (హెచ్చరిక సంకేతాలు) కొత్తగా వచ్చి, నిరంతరం ఉండి, క్రమంగా తీవ్రతరం అయ్యే తలనొప్పి (ముఖ్యంగా ఉదయం ఎక్కువగా ఉంటే)పెద్దవారిలో మొదటిసారి వచ్చే సీజర్ (మూర్ఛ)

కారణం లేని పదేపదే వాంతులు
మసక దృష్టి లేదా డబుల్ విజన్
వినికిడి నష్టం, సమతుల్యత లోపం
శరీరం ఒకవైపు బలహీనత లేదా తిమ్మిరు
మాట్లాడటం లో తత్తర, జ్ఞాపక సమస్యలు వ్యక్తిత్వ మార్పులు, కారణం లేని మగత

ముఖ్యం గా భయపడకూడదు, కానీ ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలి. ఆధునిక లిఎం ఆర్ ఐ మరియు సి టి స్కానింగ్‌లు మెదడులోని సమస్యలను త్వరగా గుర్తించి సరైన చికిత్స మార్గం నిర్ణయించడంలో సహాయపడతాయి. ఆశాకిరణం:మెదడు ట్యూమర్ చికిత్సలో భారీ మార్పులు వచ్చాయి. గతంలో ప్రజలు క్రానియోటమీ (పుర్రె తెరవడం) గురించి భయపడేవారు. ఇప్పుడు న్యూరోసర్జరీ చాలా ఖచ్చితమైనది, కనీస ఇన్వేసివ్‌లి మరియు వ్యక్తిగతీకరించినది. ట్యూమర్ రకం, పరిమాణం మరియు స్థానం బట్టి మైక్రోసర్జరీ, ఎండోస్కోపిక్ సర్జరీ, ఇమేజ్-గైడెడ్ నావిగేషన్, ఫోకస్డ్ రేడియేషన్ వంటిలి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ప్రధాన పురోగతి: జాప్ ఎక్స్ న్యూరో రేడియో సర్జరీ వంటి స్టీరియోటాక్టిక్ న్యూరో-రేడియోసర్జరీ. ఇది ఎలాంటి కోత లేకుండా, పుర్రె తెరవకుండా, సబ్-మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో ట్యూమర్‌పై ఫోకస్డ్ రేడియేషన్ అందిస్తుంది. ఎంపిక చేసుకున్న రోగులకు డే-కేర్ చికిత్స, త్వరగా కోలుకోవడం సాధ్యమవుతుంది. ఈ వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందేశం లక్షణాలను త్వరగా గుర్తించండి, నిపుణుల సలహా తీసుకోండి. ఆధునిక సాంకేతికత మెదడు ట్యూమర్ చికిత్సను సురక్షితం, ఖచ్చితం మరియు తక్కువ బాధాకరంగా చేస్తోంది.

## ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**– గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**– ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలి**
**– అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. సంపూర్ణ లక్ష్యం**
**– కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ను కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. సోమవారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించాలని, పరిసరాల పరిశుభ్రత, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వన మహోత్సవం, జల సంరక్షణ, ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితర అంశాలపై చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గ్రామస్థులకు ఎస్.ఐ.ఆర్ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, బీ.ఎల్.వో లు కొత్త ఓటర్ల ను నమోదు చేస్తారని, గతంలో గ్రామాల్లో నివాసం ఉండి, ఇప్పుడు వేరే ఊర్లకు వెళ్లిన వారు, మరణించిన ఓటర్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ నెల 25 నుంచి ఇండ్ల వద్దకు బి.ఎల్.వో లు వచ్చి ఫారాలు ఇస్తారని, వాటిలో మన పూర్తి వివరాలను రాసి, సరైన ధృవ పత్రాలు ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు. బీ ఎల్ వోలకు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ.ఆర్.వో స్థాయిలో కొత్త ఓటరు జాబితాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రచురిస్తారని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. 2002 లో ఉన్న మన ఓటరు సంఖ్య ను అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కొనసాగుతుందని, పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ కూడా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా ఇంతవరకు తడి,పొడి చెత్త నిర్వహణతో పాటు శానిటరీ, మెడికల్ వేస్ట్ చెత్తతో సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ విషయంలో గ్రామ సర్పంచి, కార్యదర్శి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇండ్లలో పోగయ్యే చెత్తను నిల్వ చేసేలా గ్రామస్థులకు తెలియజేయాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకం లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ప్రతీ రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, సీజనల్ వ్యాధులు, జ్వరాలు, డెంగీ, మలేరియా ప్రబల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## మందుల బస్తీ చౌరస్తాలో పగిలిన నీటి పైప్‌లైన్ మరమ్మతులకు చర్యలు









కూకట్పల్లి, జూన్ 08(నేటిశుభోదయ):కూకట్పల్లి నియోజకవర్గం,మందుల బస్తీ చౌరస్తాలో నీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించారు. స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడగా, అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన వాటర్ వర్క్స్ అధికారులకు ముద్దం నర్సింహ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ సమస్యను గుర్తించి వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేసిన ముద్దం నర్సింహ యాదవ్ కి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ముద్దం నర్సింహ యాదవ్ మరోసారి తన బాధ్యతను చాటుకున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## మున్సిపల్ కార్యాలయ ఆవరణలో
# పరిశుద్ధంపై అవగాహన కార్యక్రమం



మంథని, జూన్-08,నేటి శుభోదయ:మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 12, 13వ వార్డుల వార్డు సభను సోమవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త మరియు ప్రత్యేక జాగ్రత్త చెత్తలను వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని అవగాహన కల్పించారు. అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, భవిష్యత్తు తరాల కోసం సురక్షితమైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం, త్రాగునీటి సంరక్షణ, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వారి నుంచి వినతిపత్రాలు మరియు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య , వేముల లక్ష్మి , తహశీల్దార్ శ్రీ అరిఫొద్దిన్ , ఎంఎల్‌హెచ్‌పి శ్రీమతి శ్రీవాణి , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న బదిలీ

### బోనకల్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాచినేని రవి




రాథోడ్, బోనకల్, జూన్ 8: బోనకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పొదిల వెంకన్న బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా మాచినేని రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గత కొంతకాలంగా బోనకల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన పొదిల వెంకన్న తన సేవల ద్వారా ప్రజలకు చేరువై, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ఆయన బదిలీ నేపథ్యంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు.ఇదిలా ఉండగా, నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మాచినేని రవి సోమవారం బోనకల్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, చట్టపరమైన సేవలను సమర్థవంతంగా అందిస్తానని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖతో సమన్వయం కలిగి ఉండాలని కోరారు.నూతన ఎస్ఐకి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# కేశంపేటలో బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలి

### ఎస్సై రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు




నేటి శుభోదయ : న్యూస్:కేశంపేట మండల కేంద్రంలో గల్లీకి ఒక బెల్ట్ షాపు ఉన్నట్లు ఆరోపిస్తూ, వాటి కారణంగా గ్రామంలో సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తెల్లవారుజామునే మద్యం సేవించే వారి సంఖ్య పెరగడంతో అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వెంటనే అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం ఎస్సై రాజ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బైరమోని బాలరాజ్, బొజ్జం శ్రీశైలం, గంజాయి దశరథం, తలసాని పవన్ కుమార్ రెడ్డి, పోలేమని సతీష్, బైకని శేఖర్, రాజు, రాజేందర్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేసిన కార్యదర్శికి గ్రామస్తుల ఘన సత్కారం

### సేవలకు గుర్తింపుగా శాలువాతో సన్మానించిన గ్రామస్తులు



కేశంపేట,నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని మంగళగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు తొమ్మిది నెలల పాటు సేవలందించిన శ్రీనివాసులు బదిలీ కావడంతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలులో ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఆర్టీ కల్చర్ రాజేష్, గ్రామ సర్పంచ్ కొంటం నరేందర్ రెడ్డి, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి యాదగిరి, మహిళా సమాఖ్య ఎంపిఓ జానకి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు. శ్రీనివాసులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మంగళగూడలో ప్రత్యేక గ్రామసభ..

### పరిశుభ్రతపై ప్రజలకు దిశానిర్దేశంచెత్తను వేరు చేయండి..

### గ్రామాన్ని కాపాడండి: అధికారుల పిలుపు



కేశంపేట, నేటి శుభోదయ:99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కేశంపేట మండలంలోని మంగళగూడ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026, వర్షాకాల సన్నద్ధత, మంచినీటి నిర్వహణ, జల సంరక్షణ, హరితహారం ప్లాంటేషన్, రైతుల రిజిస్ట్రేషన్ మరియు ఎస్ఐఆర్ అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కొత్తగా అమలులోకి వచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక వ్యర్థాలుగా నాలుగు బుట్టల్లో వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని వివరించారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఆర్టీ కల్చర్ రాజేష్, గ్రామ సర్పంచ్ కొంటం నరేందర్ రెడ్డి, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి యాదగిరి, హెల్త్ డిపార్ట్‌మెంట్ శివానంద్, వార్డు సభ్యులు, మహిళా సమైక్య సీపీ జానకి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. సంపూర్ణ లక్ష్యం**

**- కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, వర్షాకాలంలో ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ను కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.సోమవారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించాలని, పరిసరాల పరిశుభ్రత, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వన మహోత్సవం, జల సంరక్షణ, ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితర అంశాలపై చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గ్రామస్థులకు ఎస్.ఐ.ఆర్ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, బీ.ఎల్.వో లు కొత్త ఓటర్ల ను నమోదు చేస్తారని, గతంలో గ్రామాల్లో నివాసం ఉండి, ఇప్పుడు వేరే ఊర్లకు వెళ్లిన వారు,మరణించిన ఓటర్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ నెల 25 నుంచి ఇండ్ల వద్దకు బి.ఎల్.వో లు వచ్చి ఫారాలు ఇస్తారని, వాటిలో మన పూర్తి వివరాలను రాసి, సరైన ధృవ పత్రాలు ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు. బీ ఎల్ వోలకు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ.ఆర్.వో స్థాయిలో కొత్త ఓటరు జాబితాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రచురిస్తారని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. 2002 లో ఉన్న మన ఓటరు సంఖ్య ను అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కొనసాగుతుందని, పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ కూడా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా ఇంతవరకు తడి,పొడి చెత్త నిర్వహణతో పాటు శానిటరీ, మెడికల్ వెస్ట్ చెత్తతో సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ విషయంలో గ్రామ సర్పంచి, కార్యదర్శి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇండ్లలో పోగయ్యే చెత్తను నిల్వ చేసేలా గ్రామస్థులకు తెలియజేయాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకం లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ప్రతీ రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, సీజనల్ వ్యాధులు, జ్వరాలు, డెంగీ, మలేరియా ప్రభల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, కూసుమంచి



# మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్ శ్రీలత

### గానం, వ్యాఖ్యానం,సంగీతం,నటన,బోధనలలో రాణింపు



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: కళారంగంలో ఒక ప్రక్రియలో రాణించడమే గగనం.అలాంటిది పలు ప్రక్రియలలో రాణిస్తూ కితాబులందుకోవడం విశేషమే. అరుదైన బహుముఖ ప్రజ్ఞతో గుర్తింపు పొందారు ఖమ్మం నగరానికి చెందిన పుసులూరి శ్రీలత.చిన్నతనంనుంచే సంగీతంపై మక్కువ వుండడంతో శాస్త్రీయ సంగీతంలో ప్రాథమిక పాఠాలు గురువుల పర్యవేక్షణలో ఆమె నేర్చుకున్నారు. ఆ పునాది ఆమె గాత్రానికి చక్కని పట్టును, రాగయుక్తంగా పాడగలిగే నైపుణ్యాన్ని సంతరించి పెట్టింది. సినిమా, భక్తిగీతాలాపనలే కాకుండా కర్ణాటక శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. తనకున్న శాస్త్రీయ సంగీత విద్యను పదిమందికి పంచాలన్న ఉద్దేశ్యంతో ఎంతోమందికి ఆన్లైన్ ద్వారా ఉచితంగా సంగీత శిక్షణను శిక్షణనందిస్తున్నారు.గాయని డా.సంధ్యారాణి కూడా శ్రీలత వద్దే భక్తి,దేశభక్తి,జానపద గీతాలకు సంబంధించిన లలిత సంగీతాన్ని నేర్చుకున్నట్టు ఓ సందర్భంలో పేర్కొనడం విశేషం.అదేవిధంగా సామాజిక చైతన్యం కోసం స్వచ్ఛభారత్,అక్షరాస్యత వంటి అంశాలపై షార్ట్ ఫిలింలలో నటించి నటిగా కూడా తన ప్రతిభను కనబర్చారు.యూట్యూబ్,సోషల్ మీడియాలలో ఆమె సంగీత కచేరి,నటనకు సంబంధించిన వీడియోలు దర్శనమిస్తాయి. ప్రముఖ మీడియా సంస్థ ఐ డ్రీమ్ వంటి ఛానల్లలో ఆమె ఇంటర్వ్యూలు ప్రసారమయ్యాయి. ఖమ్మంలో ఏటా జరిగే త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలలో క్లాసికల్ కచేరీలు చేస్తూ సంగీత ప్రియుల ప్రశంసలు పొందారు.ఆమె కేవలం కీర్తనలకే పరిమితం కాకుండా అన్నమయ్య,రామదాసు కీర్తనలు లలిత గీతాలను శ్రావ్యంగా ఆలపించడంలో గుర్తింపు పొందారు.సాంప్రదాయ వేదికలపైనే కాకుండా పలు ఛానల్లు,ఆధునిక డిజిటల్ ప్లాట్ ఫాంలపై శ్రీలత సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పల్లెటూరు ఆత్మను ప్రతిబింబించే స్వచ్ఛమైన జానపద గీతాలు ఆమె గాత్రం నుంచి జాలువారుతుంటాయి.పేరడీ పాటలను డిజిటల్ రూపంలో డిజైన్ చేసి ప్రేక్షకులకు అందించారు.



### వ్యాఖ్యానంలో దిట్ట

వృత్తిరీత్యా కామారెడ్డిలో హైస్కూల్ గెజిటెడ్ హెడ్మిస్ట్రెస్ కావడంతో మాతృభాషపై పట్టు,పదజాలాభివృద్ధి సహజంగానే పుష్కలంగా లభించింది.తనకున్న భాషాజ్ఞానంతో వ్యాఖ్యాతగా కూడా ప్రేక్షకామోదం పొందారు. ఖమ్మంలో మొగిలి ఎంటర్టైన్మెంట్స్ నిర్వహించిన ఆనందలహరి,నవ్వుల దినోత్సవం,ఆకాశంలో ఒక తార వంటి భారీ కార్యక్రమాలకు శ్రీలత హోస్ట్ గా వ్యవహరించి మన్ననపొందారు.హైదరాబాద్ రవీంద్ర భారతిలో మొగిలి గుణకర్ నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవంలో యాంకర్ గా వ్యవహరించి సినీనటులు బాబూమోహన్,మల్లం రమేష్ ల మెప్పు పొందారు. పూర్వ భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్న ఒక కార్యక్రమానికి ఈమె హోస్ట్ గా వ్యవహరించడం విశేషం.పలు సాంస్కృతిక సంస్థలకు యాంకర్ గా పనిచేశారు.సినీ సంగీత కార్యక్రమాల సందర్భంలో గాయకులు పాడబోయే పాట ఏ రాగంలోనిది దాని ప్రాముఖ్యత ఏంటో శ్రోతలకు ఆమె చక్కగా వివరిస్తుంటారు .పాట రచయిత,సంగీతదర్శకుడు,తెరమీద నటించిన నటులు,సినిమా పేరు,సంవత్సరం,సన్నివేశ వివరాలు,నేపథ్యం తదితర మూలాల్లోకి వెళ్లి ప్రస్తావిస్తుంటే ప్రేక్షకులను ఆసక్తిగా ఆలోచింపజేయడం శ్రీలత వ్యాఖ్యానంలోని ప్రత్యేకత. ఆమె వేదికనెక్కే ముందు వినిపించబోయే పాటలపై పూర్తి అధ్యయనం చేస్తారు. అందుకే సక్సెస్ఫుల్ యాంకర్ గా ప్రాచుర్యం పొందారు.అంతేగాకుండా విద్యార్థుల కోసం పేరడీ పాటలను సృష్టించి తానే స్వయంగా పాడుతూ పాఠ్యాంశాలు బోధించడం ఈమెకు వెన్నతో పెట్టిన విద్య.ఉపాధ్యాయులకు బోధనా మెలుకువలను శాటిలైట్ ఛానల్,దూరదర్శన్ ద్వారా శిక్షణ అందించిన విశేష అనుభవం శ్రీలతకు వుంది.ఈమెను స్ఫూర్తిగా తీసుకొని మరెంతోమంది ఆల్ రౌండ్ నైపుణ్యం గల కళాకారులు,ఉపాధ్యాయులు వెలుగులోకి రావాలని ఆశిద్దాం

# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- గర్భిణీలు సేవలను వినియోగించుకోవాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 9 న (మంగళవారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 10 సంవత్సరాల నుంచి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన, సమగ్ర గర్భధారణ వైద్య సేవలను అందించడం, తల్లి-శిశు మరణాలను తగ్గించడం, హై-రిస్క్ గర్భధారణలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**- కార్యక్రమంలో అందించబడే సేవలు**

గర్భిణీలకు సమగ్ర వైద్య పరీక్షలు, రక్తపోటు, బరువు, రక్తహీనత పరీక్షలు, రక్తం, మూత్ర పరీక్షలు మరియు ఇతర అవసరమైన ల్యాబ్ పరీక్షలు. గర్భస్థ శిశువు ఎదుగుదల అంచనా అవసరమైన వారికి అల్ట్రా సౌండ్ సేవలు.హై-రిస్క్ గర్భిణీల గుర్తింపు మరియు ప్రత్యేక పర్యవేక్షణ. ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల పంపిణీ.ప్రసవానికి ముందు మరియు తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని తెలిపారు. పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, కుటుంబ మద్దతుపై కౌన్సెలింగ్.

**- డీఎంహెచ్ఓ సూచనలు**

గర్భిణీలు తప్పనిసరిగా తమ మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు వెంట తీసుకురావాలి.కనీసం నాలుగు ఏ ఎన్ సి చెకప్‌లు చేయించుకోవాలి.హై-రిస్క్ గర్భిణీలు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.కుటుంబ సభ్యులు గర్భిణీలను సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి సేవలను పొందేలా సహకరించాలి.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు లలో ఈ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సురక్షిత మాతృత్వం -- ఆరోగ్యకరమైన శిశువు లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు కోరారు.

## ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘంరెండు ఫోటోల విధానం రద్దు చేసి రోజుకూలీ రూ.800 ఇవ్వాలికేశంపేటలో ఉపాధి కార్మికుల మండల సదస్సు**

కేశంపేట, నేటి శుభోదయం:కేశంపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కార్మికుల మండల సదస్సు నిర్వహించారు. షాద్‌నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అమలు చేస్తున్న రెండు ఫోటోలు తీసే విధానం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిగ్నల్ సమస్యలు, యాప్ సాంకేతిక లోపాల కారణంగా కార్మికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని అన్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స కిట్లు, వడదెబ్బ





నివారణ చర్యలు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేమార్పులను

ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రోజుకూలీని రూ.800కు పెంచి, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని కోరారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీసం రూ.26 వేల వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కేశంపేట మండల కమిటీ ఎన్నికలు నిర్వహించి అధ్యక్షురాలిగా కుమ్మరి సుజాత, కార్యదర్శిగా నాగిళ్ల అంబేద్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు కార్మికులు, సంఘ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- మంత్రి పొంగులేటికి సయ్యద్ సాదిక్ అలీ వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించి వారి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. ఖమ్మం జిల్లా ఏదులాపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మైనార్టీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2.20 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.5 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోనే ఆదర్శప్రాయమైన షాదీఖానా నిర్మించాలని కోరారు. అలాగే ముస్లిం సోదరుల ఖననాల కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఖబరస్తాన్‌గా కేటాయించి, రెవెన్యూ శాఖ ద్వారా హద్దులు నిర్ణయించి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పల్లెగూడెం ప్రాంతంలో మసీదు నిర్మాణం కోసం 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడంతో పాటు, పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపల్ పరిధిలో జనాజా వాహనం అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే వాహనం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఈద్గా స్థలాన్ని ఫ్లోరింగ్ చేసి ప్రార్థనలకు అనువుగా తీర్చిదిద్దాలని తెలిపారు. మైనార్టీ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి కుట్టు మిషన్లు వంటి ఉపాధి సాధనాలను పంపిణీ చేయాలని, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి అర్హులైన మైనార్టీలకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంతో పాటు నూతనంగా ఏర్పడిన ఈ మున్సిపాలిటీలో వృత్తి విద్యా కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.మైనార్టీల సంక్షేమం, విద్య, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఈ వినతులను సానుకూలంగా పరిశీలించాలని సయ్యద్ సాదిక్ అలీ కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు, మైనార్టీ ప్రతినిధులు, నజీరుద్దీన్ మహమ్మద్ హుస్సేన్ అల్లా బకాష్ జానీ సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమర్శలు ప్రతి విమర్శలతో రగులుతున్న తెలుగు రాష్ట్రాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: అన్యోన్యంగా కలిసిమెలిసి సోదర భావంతో నివసించే తెలుగు రాష్ట్రాల ప్రజలను కొందరు అవకాశం వాద రాజకీయ నాయకులు, ఊరు పేరు లేని తెలంగాణ వాదుల మని వాదులమని కొందరు రెచ్చగొట్టే ప్రసంగాలను చేస్తున్నారు. మరి కొందరు రాజకీయ నాయకులు తమ రాజకీయాల ప్రయోజనాల కోసం కావాలనే రెచ్చగొడుతూ వైశ్యామ్యాలను సృష్టిస్తున్నారు. ముఖ్యమంత్రి స్థాయి లో ఉన్నవారు సైతం సమస్యలను పరిష్కరించగా పోగా విమర్శించేవాన్ని సమర్థిస్తున్నారు. వారి వారి రాజకీయ వ్యక్తిగత ఏజెండాలను ప్రజలపై రుద్దాలని చూస్తున్నారు. వారు చేసిన అక్రమాలు మరచి, ఇతరుల అక్రమాలపై దాడి చేస్తున్నా రూ? విమర్శలు సహితుకంగా కాకుండా వ్యక్తిగత కుటుంబాలపై చేయడం ఎంతవరకు సబబు. అందరూ మేధావులు అని చెప్పుకునేవారు నీ జాతి నిజంగా విమర్శించడం వారి విజ్ఞత కు తగదు. స్టేజి పై ఉన్న అనుభవజ్ఞులైన మేధావులు సైతం వారికి సర్ది చెప్పి సహేతుకమైన విమర్శ చేయమని సలహాలు ఇవ్వకుండా మౌనంగా ఉండడం మేధావులు అని చెప్పుకునే వారి విజ్ఞతకు తర్కానమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రాల తెలుగు ప్రజలు సమైక్యంగా సఖ్యతతో కలిసిమెలిసి జీవిస్తుంటే ఓర్వలేని కొందరు రాజకీయ నాయకులు వారి రాజకీయ స్వప్రయోజనాల కోసం రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు రేపుతున్నారు. లౌకికవాద మేధావులు అభ్యుదయవాదులు వామపక్షవాదు లు ఈ వివాదాలకు పులిస్టాప్ పెట్టేందుకు కృషి చేయాలి.

## ఖమ్మం నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొన్ని ప్రైవేట్ స్కూల్స్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో అనేక చోట్ల నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తున్నారు. అనేక చోట్ల ఉన్న పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ లేదు, విద్యార్థుల సంరక్షణ లేదు, మూడు నాలుగు అంతస్తు భవనంలో విద్యను బోధిస్తూ సేఫ్టీ పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మీనా మీసాలు లెక్కిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఆ శాఖ అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా విధానం ఒకటే అయిన ఫీజులు మాత్రం ఇష్టానురాజ్యంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. అయినా కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ. కొన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంటారు. కనీసం తల్లిదండ్రులకు సైతం గౌరవ మర్యాదలు ఇవ్వని పరిస్థితి. ఖమ్మం నగరంలో ఇటీవల కాలంలో కార్పొరేట్ సంస్థలలో ఉన్న ఫీజులను వసూళ్లు చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించే అవకాశం లేదు. తాము ప్రతికలకు యాడ్స్, రాజకీయ, స్టూడెంట్స్ యూనియన్ నేతలకు చందాలు ఇస్తున్నాం అని చెప్పడం కొసమెరుపు. ప్రవేట్ పాఠశాల వసూళ్లతో బెంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.తల్లిదండ్రుల మేల్కోవాలి నిర్దిష్టమైన ప్రమాణాలను, నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలోనే మీ పిల్లలను చదివించాలి అని సూచిస్తున్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను సైతం ఎక్కువ మార్కుల వచ్చినట్లుగా ప్రచారం కొనసాగిస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న స్కూళ్లపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది మరి. ఇంకా మరిన్ని వివరాలతో త్వరలో రోజు వారి సంచికలో ప్రచురితం జరుగుతుంది.

## మంత్రి తుమ్మల ఆదేశాలతో లకారం జంక్షన్ లో విద్యుత్ లైట్లు పాంటెన్ లతో కాంతులీనుతున్న పివి విగ్రహం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆరు నెలలగా పౌశీటెన్, కలర్ లైట్లు పనిచేయకుండా కళావిహీనంగా ఉన్న పీవి విగ్రహ సర్కిల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధికారులు లకారం జంక్షన్ లో కొత్తగా అత్యంత ఎత్తైన పౌంటెన్లు,నూతన విద్యుత్ లైట్లు, పాడైపోయిన స్టీల్ గ్రిల్స్ స్థానంలో కొత్తగా గ్రిల్స్, గ్రీనరి ను కూడా ఏర్పాటు చేశారు.

# యువత జేబులకు చిల్లు, కోట్లు సంపాదించుకున్న ఓకే సాయి

**- ఆన్‌లైన్ మోసాలపై ఉక్కుపాదం ఎప్పుడూ..**

**- ఓకే సాయి వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేయాలని బాధితుల డిమాండ్- సీఎం వద్ద నాకు అండదండలు ఉన్నాయి -నా మామ సిఎం వద్దా పనిచేస్తున్నాడు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సోషల్ మీడియా వేదికలను అడ్డాగా చేసుకుని నిరుద్యోగ యువత ఆశలను పెట్టుబడిగా మార్చుకుని లక్షలాది రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సూర్యతండాకు చెందిన యూట్యూబర్ ఓకే సాయి అలియాస్ బానోత్ సాయినాథ్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నాకు సీఎం వద్ద అండదండలు ఉన్నాయని అక్కడ నా మామ పని చేస్తున్నాడని బహిరంగంగా ఓకే సాయి పేర్కొంటూ కొందరు భయభ్రాంతులకు గురిచేస్తూ పబ్బం



గడుపు కోవడం షరా మామూలే. వివరాల్లోకి వెళితే.... సోమవారం ఓకే సాయి చేతిలో మోసపోయిన బాధితులు ఓకే సాయి ఇంటి ముందు నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇప్పటికే పలువురు బాధితుల ఫిర్యాదుల మేరకు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనా, బాధితులకు న్యాయం ఎప్పుడు జరుగు తుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. బాధితుల కథనం ప్రకారం,"పెట్టుబడి లేకుండా ఆదాయం", "ఇంట్లో కూర్చునే కోట్లు సంపాదన", "ట్రాప్ షిప్పింగ్‌తో జీవితమే మారిపోతుంది"వంటి ఆకర్షణీయమైన మాటలతో యువతను ఆకట్టుకుని కోర్సులు, శిక్షణ కార్యక్రమాల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే డబ్బులు చెల్లించిన తర్వాత ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పలువురు ఆర్థికంగా నష్టపోయామని బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువకులు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు తమ కష్టార్జిత డబ్బును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. సోషల్ మీడియాలో గత రెండేళ్లుగా వస్తున్న ఆరోపణలు, తాజాగా నమోదైన కేసులు, బాధితుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ వ్యవహారాన్ని కేవలం సాధారణ ఫిర్యాదుగా కాకుండా లోతుగా విచారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కేవలం కేసు నమోదు చేసి ఫైళ్లకే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా బాధితుల వివరాలను సేకరించి ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేపట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే సైబర్ క్రైమ్,ఆర్థిక నేరాల విభాగం,ఆదాయపు పన్ను శాఖలు కూడా రంగంలోకి దిగి ఆర్థిక లావాదేవీలను పరిశీలించాలని కోరుతున్నారు.సోషల్ మీడియాలో కోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకునే వ్యక్తుల ఆదాయ వనరులు,ప్రజల నుంచి సేకరించిన నిధుల వినియోగం,బ్యాంకు లావాదేవీలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. నిరుద్యోగ యువత కలలను ఆసరాగా చేసుకుని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి."ఆన్‌లైన్‌లో రంగురంగుల మాటలు చెప్పి డబ్బులు దోచుకునే వారిపై ఉక్కుపాదం మోపకపోతే మరిన్ని కుటుంబాలు నష్టపోయే ప్రమాదం ఉంది" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నమోదైన కేసులపై పోలీసులు పారదర్శకంగా,వేగంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా ఖమ్మం తో పాటు కారేపల్లి తదతర ప్రాంతాల్లో ఉన్న జర్నలిస్టు లకు సైతం పెద్ద మొత్తంలో డబ్బును పంపిణీ చేసినట్లు ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మరోవైపు జర్నలిస్టు లే కాక రాజకీయ, పోలీసు తో పాటు పలు శాఖల అధికారులకు పెద్ద మొత్తంలో డబ్బును పంపిణీ చేశారనే ఆరోపణలు సైతం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# డయేరియా,పోలియో,నులిపురుగుల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 08 నేటి శుభోదయ :వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ భుజంగరావు అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలను వహించడం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ....ఐదు సంవత్సరాలు లోపు పిల్లల్లో 1) డయేరియా,నీళ్ల విరోచనాలు నిర్మూలన కార్యక్రమం.2) పల్స్ పోలియో కార్యక్రమం. 3) జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఈ మూడు కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించినట్లు తెలియజేశారు. డయేరియా నిర్మూలన కార్యక్రమం డయేరియా నిర్మూలన కార్యక్రమం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ త్రిభుజంగారావు అధ్యక్షత వహించి ఈ విధంగా మాట్లాడారు....ఈ కార్యక్రమాన్ని జూన్ 16వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఎవరు కూడా డయేరియా లక్షణాలతో మరణించకుండా జాగ్రత్త పడాలని,అదేవిధంగా ప్రతి ఇంట్లో5 సంవత్సరాల లోపు పిల్లల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు,14 జింక్ మాత్రలు వారి ఇంట్లో ఉంచాలన్నారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలు డయేరియాకు గురికాకుండా వారి తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్,జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని, మొదటి దశలో జూన్ ఒకటో తేదీ నుండి జూన్ 15వ తేదీ వరకు కార్యక్రమ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు.రెండవ దశలో జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.ఈ దశలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని,పట్టణ మురికి వాడలో,గిరిజన ప్రాంతాలు,మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే వారిలో డయేరియా మరణాలు జరగకుండా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.దీనికోసం గ్రామ,పట్టణ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని,పారిశుద్ధ్యము,వ్యక్తిగత పరిశుభ్రత,చేతుల శుభ్రత,స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.డయేరియా కేసులను ప్లాన్ ఏ,ప్లాన్ బి,ప్లాన్ సి గా విభజించి చికిత్సను అందించాలన్నారు.గ్రామస్థాయిలో ఏఎన్ఎం,ఆశ,అంగన్వాడి టీచర్,పంచాయతీ సెక్రెటరీ సమన్వయంతో డయేరియా వ్యాధి సోకకుండా,మెప్మా మహిళా సమాఖ్య,సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్,సభ్యులను సమన్వయ పరుచుకుంటూ ఏరియాను నిర్మూలించాలన్నారు.డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ....ప్రతి తల్లి చేతుల శుభ్రత పాటిస్తూ,బ్రెస్ట్ శుభ్రతను పాటించాలని,ఐదు సంవత్సరాల లోపు పిల్లల కోసం డయేరియా రాకముందే ముందు జాగ్రత్తగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లను 14 జింక్ మాత్రలను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్య క్రమంపై డి ఐ ఓ డాక్టర్ అశోక్ అవగాహనను కల్పించడం జరిగింది. జాతీయ



టీకాల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమశీ పై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ భుజంగరావు అధ్యక్షతన నిర్వహించినట్లు డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్రంలో పల్స్ పోలియో చివరి కేసు 2014 సంవత్సరంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హౌరా పట్టణంలో నమోదైనట్లు తెలియజేశారు.అప్పటినుండి ఇప్పటివరకు భారతదేశంలో నూతనంగా పోలియో కేసు నమోదు కాలేదు అన్నారు.ఈ కార్యక్రమం ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ఈనెల జూన్ 28వ తేదీ రోజు బూతు స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని,జూన్29,30వ తేదీలలో వైద్య సిబ్బంది,వాలంటీర్లు గృహ సందర్శన ద్వారా ఇంటింటికి తిరిగి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు భుజంగరావు మాట్లాడుతూ....అన్ని సహాయ సహకారాలు,సమన్వయంతో కొనసాగాలన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమశీలోజిల్లా స్థాయిలో విద్యుత్ శాఖ వారు నిరంతరం విద్యుత్తును సరఫరా చేయాలని లేకుంటే పల్స్ పోలియో చుక్కల మందు,టీకాలు పొటెన్సీ పోతుందన్నారు.ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల జాబితాను సిద్ధం చేసి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.అదేవిధంగా రీజనల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ సహకారంతో ఆరోజు అవసరమయ్యే వాహనాలను సమకూర్చుకోవాలన్నారు.ప్రతి బూతులో నలుగురు ఉంటారని మొదటిరోజు పోలియో చుక్కల మందును బూతు వద్ద వేయడం జరుగుతుందని రెండవ రోజు మూడవ రోజు గృహ సందర్శన ద్వారా ప్రతి ఇంటిని సందర్శించే ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు బూతు స్థాయిలో తప్పిపోయిన వారికి పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు.అన్ని శాఖల సమన్వయంతో కలిసి పోలియో కార్యక్రమాన్నిరూరల్ వాటర్ సప్లై వారు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని,డిపిఆర్ఓ వైడ్ పబ్లిసిటీ ద్వారా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు.జిల్లావ్యాప్తంగా బస్టాండ్లు,రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేయించాలన్నారు.నులిపురుగులనిర్మూలన దినోత్సవం పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనలో భాగంగా ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు ఆల్బెండజోళ్ళ మాత్రను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ మాత్రను బాగా నమిలి చప్పరించాలని తెలియజేశారు.శరీరంలో నులిపురుగుల ద్వారా విద్యార్థులు రక్తహీనతకు గురి కావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రతి పాఠశాలలో ఒక నోడల్ ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్ని శాఖల అధికారులను సమన్వయపరచుకుంటూ గ్రామంలో డయేరియా మరణాలు జరగకుండా,ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల మందు వేయించేలా,ఒకటి నుండి 19 సంవత్సరాల మధ్యనున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రను ఇవ్వడం ద్వారా రక్తహీనత ను తొలగించి నుదుపురుగుల నిర్మూలించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సందర్భంగా నులిపురుగుల నిర్మూలన పై పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ,ప్రోగ్రాం అధికారి డి ఐ ఓ డాక్టర్ ఎం అశోక్,డీఈవో పి అశోక్,జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ రవికుమార్,ఆర్డబ్ల్యూఎస్ నుండి వెంకటేశ్వర్ గౌడ్,విద్యుత్తు శాఖ నుండి పివి రాజేశ్వర్,మైనార్టీ విభాగం అధికారిని కృష్ణవేణి,ఇలా ఉపవైద్యాధికారులు డాక్టర్ రవీందర్,డాక్టర్ సికందర్ నాయక్,డాక్టర్ సమత ఇంకా వివిధ అనుబంధ శాఖల నుండి అధికారులు,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ శిఖరా,వైద్య సిబ్బంది నారాయణ,ఘన్పూర్ వెంకటేశ్వర్లు,సచిన్,తరుణ్,మనోహర్ జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశానికి హాజరు కావడం జరిగింది.



## జాకబ్ గాప్ స్కూల్ లీలలు
## పర్మిషన్ నిల్, పైసల్ వసూల్ ఫుల్లు

**- తల్లిదండ్రుల జేబులకు చిల్లు- నిద్రమత్తులో విద్యాశాఖ, ప్రశ్నించిన వారిని నోట్ల వర్షంతో నోరు మూపిస్తున్న యాజమాన్యం- స్కూల్ ప్రారంభం కాకముందే వసూళ్ల పర్వానికి తెర తీసిన ప్రిన్సిపాల్ - ఫైర్ అయితే నో సేఫ్టీ , విద్యార్థుల ప్రాణాలకు రక్షణ ఏది - అరకొర విద్యార్హతలు ఉన్న వారితోనే విద్యా బోధన**



ఖమ్మం,బొనకల్లు, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, బోనకల్ మండల పరిధిలోని బోనకల్ ప్రధాన రహదారికి సమీపంలో గత కొంతకాలంగా నిర్వహించబడుతున్న జాకప్ గాప్ స్కూల్లో పైసల వసూళ్ల పర్వం రోజురోజుకు మితిమీరి పోతుంది. ఎటువంటి సేఫ్టీ పద్ధతులను పాటించక పోయిన కూడా ఆ స్కూల్ నిర్వహించేందుకు మండల జిల్లా విద్యాశాఖ అధికారులు అనుమతి ఎలా ఇచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఏదో గ్రామాల్లో నిరక్షరాశులయిన తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకొని కొంతమంది పిఆర్ఓ ల ద్వారా స్కూల్లో విద్యార్థులను చేర్పించుకుంటున్నారు. విద్యాబోధన విషయంలో కూడా అరొకొర అర్హతలు ఉన్న వారితో విద్యాబోధనను నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఫైర్ సేఫ్టీ అసలే లేదు. మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ గీతాన్ని ప్రతిరోజు ప్రతిరోజు స్కూల్లో ఆలపించాలి కానీ అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ మోనార్కగా వ్యవహరిస్తూ ఎటువంటి నియమ నిబంధనలను పాటించకుండా ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుకు విద్యార్థుల తల్లిదండ్రులు విసుగెత్తుతున్నారు.

## దరిపల్లి అనంత రాములు కళాశాలలో
## ఎన్సీసీ విద్యార్థులకు 'బి' సర్టిఫికెట్ల ప్రదానం

**- శ్రీరంగం వరుణ్ త్రిలోక్ విద్యార్థికి జేఎయూఓ ర్యాంక్ ప్రదానోత్సవం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్ ( ఇంజనీరింగ్, యం.బి.ఎ) (డేర్ కాలేజ్) లో ఎన్సీసీ విద్యార్థులకు 'బి' సర్టిఫికెట్ల ప్రదానోత్సవం, వరుణ్ త్రిలోక్ విద్యార్థికి జూనియర్ అండర్ ఆఫీసర్ (జేయుఓ) ర్యాంక్ ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎన్సీసీ శిక్షణను 2024-25, 2025-26 లలో జాయిన్ అయి విజయవంతంగా పూర్తి చేసిన జూనియర్, సీనియర్ విద్యార్థిని విద్యార్థులు శ్రీరంగం వరుణ్ త్రిలోక్ (డిప్లొమా మైనింగ్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), దేవనూరి సుమంత్(డిప్లొమా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), జూలూరి సౌమ్య (డిప్లొమా కంప్యూటర్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), పెద్దోజు స్పందన (డిప్లొమా కంప్యూటర్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), షేక్ హీనా హర్షద్ (డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), దాసరి రమ్య (డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్) లకు 'బి' సర్టిఫికెట్లను అందజేయగా, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ప్రతిభ కనబరిచిన శ్రీరంగం వరుణ్ త్రిలోక్ ఫైనల్ ఇయర్ మైనింగ్ విద్యార్థికి జూనియర్ అండర్ ఆఫీసర్ (జేయుఓ) ర్యాంక్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.



ఆయన మాట్లాడుతూ ఎన్సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను, జేఎయూఓ ర్యాంక్ పొందిన విద్యార్థిని కళాశాల యాజమాన్యం అభినందించి వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించింది.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కేర్ టేకర్ ఆఫీసర్ మహేశ్వరం చిరంజీవి, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి వర్గాన్ని నాశనం చేస్తోన్న మోడీ ప్రభుత్వం



న్యూఢిల్లీ : సమాజంలో ప్రతి వర్గాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం తీవ్రంగా ఆరోపించారు. ప్రస్తుత జాతీయ వ్యవహారాల స్థితిపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల దీర్ఘకాలిక దృక్పథాన్ని, సమాజంలోని వివిధ వర్గాలపై వాటి ప్రభావాన్ని ఖర్గే ప్రశ్నించారు. కాగా, 'మీరు ఎలాంటి భారతదేశాన్ని కావాలనుకుంటున్నారో నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. మీరు సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి సూత్రాలను విస్మరించడం స్పష్టంగా కనిపిస్తుంది. పన్ను చెల్లింపుదారుల డబ్బుతో వివిధ పథకాలను ప్రారంభించి, ఆ పథకాల ప్రచారంతో ప్రజలను కొద్దిగా మోసం చేయవచ్చు. కానీ మీరు మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసులు, వంచితులు, విద్యార్థుల హక్కులను దెబ్బతీసి, వారిని ఆగ్రహానికి గురిచేశారు' అని ఖర్గే గతంలో రాజ్యసభలో మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వీడియోను తాజాగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పోస్టు చేసింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ కీలక భేటీ



ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సలహా మండలితో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. భారత్‌పై యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ప్రపంచవ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి వివిధ ఆలోచనలు, చర్యలపై చర్చలు జరిపారు. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయంగా వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం పెంపుదల, వాణిజ్యానికి మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలను వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో భారత్ ఆర్థిక వృద్ధిని మరింతగా ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై వివిధ వ్యూహాలను, చర్యలను చర్చించారని వారు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. హర్మూజ్ జలసంధిలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ డ్రోన్ల దాడికి దిగింది. అయితే వాటిని తిప్పి కొట్టడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. అంతటితో ఆగకుండా ఇరాన్‌కు చెందిన తీర ప్రాంత రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఇప్పటికే సున్నితంగా మారిన గల్ఫ్ ప్రాంతంలో తాజా పరిణామాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. హర్మూజ్ జలసంధి వద్ద ప్రారంభమైన ఈ తాజా ప్రతిష్ఠంభన ఎటు దారి తీస్తుందనేది ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రపంచ చమురు ధరలు, అంతర్జాతీయ వాణిజ్యం, పశ్చిమాసియా భద్రతా పరిస్థితులపై కూడా ఈ ప్రభావం పడే అవకాశం ఉంది.

## అమెరికాలో అక్రమ వలసదారులు.. భారత్ కీలక ప్రకటన



ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. ఎట్టి పరిస్థితుల్లో వారు దేశంలోకి ఉండనిచ్చేది లేదంటూ ఎన్నో కఠిన నిబంధనలు తీసుకవచ్చి వారిని దేశం నుంచి బహిష్కరించారు. ఈ నేపథ్యంలోనేఅమెరికా నుంచి దేశ బహిష్కరణకు గురైన వారి వివరాలు భారత్ ప్రకటించింది. భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అమెరికా నుంచి దేశ బహిష్కరణకు గురైన వారి వివరాలు ప్రకటించారు. "2026లో ఇప్పటివరకూ 1,076 మంది బహిష్కరణకు గురయ్యారు. అదే గతేడాది మట్నుత్తంగా 3,567 మంది బహిష్కరణకు గురయ్యారు. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువగా ఉంది. అయినప్పటికీ ఇది అధికమే" అని జైశ్వాల్ అన్నారు. దేశ బహిష్కరణకు గురైన వారిలో సరైన పత్రాలు లేకపోవడంతో పాటు వీసా ఉల్లంఘనలకు పాల్పడిన వారు ఉన్నారని పేర్కొన్నారు. అక్రమ వలసల విషయమై భారత్, అమెరికా దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని అక్రమ వలసలను ఎలా అరికట్టాలి, అదే సమయంలో ఇది చట్టబద్ధమైన వలసలపై ప్రతికూల ప్రభావం చూపకుండా ఎలా చూసుకోవాలి అనే దానిపై ఇరుదేశాలు దృష్టి సారించాయనిపేర్కొన్నారు. కాగా ఈ వారంలోనే భారత్‌కు చెందిన సుమారు 30 మంది వ్యక్తులు వాణిజ్య ట్రక్కు డ్రైవర్లుగా పనిచేస్తూ అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు గుర్తించారు . వీరిని త్వరలోనే దేశ బహిష్కరణకు గురిచేసే అవకాశం ఉంది. ని

## సీజేపీ ధర్నాలో ఆసక్తికర డిమాండ్, విద్యామంత్రిగా ఆయన?



న్యూఢిల్లీ: ఢిల్లీ పోలీసుల అనుమతి తరువాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా విజయవంతంగా కొనసాగుతోంది. నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్‌తో ఆవిర్భవించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఫౌండర్ అభిజీత్ దిప్కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం, విద్యా విధానంలోని లోపాల వల్ల మరణించిన విద్యార్థులకు సీజేపీ ఘన నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా మరణించిన విద్యార్థుల పేర్లను అభిజీత్ దిప్కే చదివి వినిపించారు. సామాజికకార్యకర్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ నిరసనలో వినిపించిన డిమాండ్ మరిత విశేషంగా నిలిచింది. సోనమ్ తమ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని విద్యార్థులు కోరారు, అయితే ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించిన ఆయన తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని న స్పష్టం చేశారు. యువత బాధ్యత తీసుకోవాలని అభిలషించారు. రాజకీయ నాయకులు మరియు ఉన్నతాధికారుల పిల్లలు కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోనమ్ వాంగ్‌చుక్ కోరారు. తనకు నిరసనలు చేయడం ఇష్టం ఉందనీ, కానీ న్యాయం కోసం ఇలాంటి తప్పవని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు రావాలని కూడా ఆయన పేర్కొన్నారు. కాగా ఈ నిరసనకు నాయకత్వం వహించేందుకు 'కాక్‌రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే శనివారం ఉదయం అమెరికా నుండి ఢిల్లీకి చేరుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆత్మకథ ప్రతిని చేతిలో పట్టుకుని విమానాశ్రయం నుండి బయటకు రావడం ఆయన అభిమానులను మరింత ఉత్సాహపర్చింది.

## ఘనంగా ముగిసిన 'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ



### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



### పాలమకుల గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి:కటుకూరి సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్.

రాజేంద్రనగర్,జూన్08(నేటి శుభోదయ):రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో దీర్ఘకాలికగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం,పాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ కార్యక్రమం) ముగింపు దశ గ్రామ సభ అత్యంత వైభవంగా నిర్వహించబడిందన్నారు.ఈ ముగింపు వేడుకకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.అనంతరం ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు.దీంతో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ్య మెరుగుదల,ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.పాలమాకుల గ్రామాభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సభలో సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..వర్షాకాలం సన్నద్ధత,సురక్షిత తాగునీరు,జల సంరక్షణ-మన సంరక్షణ,మొక్కల పెంపకం-వన మహోత్సవం,ఓట్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (సర్),వరద నిర్వహణ భద్రత,పలు అంశాల గురించి గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలమాకుల ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, తాసిల్దార్ రామలింగం గౌడ్,ఎంపీ ఓ రమేష్,వ్యవసాయ అధికారి శ్వేత,వివిధ శాఖల అధికారులు,కోడి గంటి చంద్ర రెడ్డి,నీరటి రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్త, వివిధ గ్రామాల సర్పంచులు,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## గ్రామాలను మింగేస్తున్న బెల్ట్ షాపులు..!






కేశంపేట

రాజేంద్రనగర్,జూన్ 8(నేటి శుభోదయ):ఒకప్పుడు గ్రామాల్లో పండుగలు,పబ్బాలు,సామాజిక కార్యక్రమాల సమయంలో మాత్రమే కనిపించే మద్యం నేడు ప్రతి వీధిలో,ప్రతి మూలలో అందుబాటులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది.రాజేంద్రనగర్,శంషాబాద్,గండిపేట్ మండల కేంద్రలతో పాటు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటంతో గ్రామీణ జీవనం అస్తవ్యస్తంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలో గల్లీకి ఒక బెల్ట్ షాపు ఉన్నట్లుగా పరిస్థితి మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఉదయం 7 గంటలకే మద్యం విక్రయాలు ప్రారంభమై రాత్రి 10,11,12 గంటల వరకు కొనసాగుతున్నాయని చెబుతున్నారు.అధికారిక అనుమతులు లేకుండానే అనేక చోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.బెల్ట్ షాపుల కారణంగా గ్రామాల్లో సామాజిక సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తెల్లవారుజామునే మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతుండటంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని,సంపాదనలో ఎక్కువ భాగం మద్యం కోసం ఖర్చవుతోందని చెబుతున్నారు. ఫలితంగా కుటుంబ కలహాలు,అప్పులు,పిల్లల చదువులపై నిర్లక్ష్యం వంటి సమస్యలు అధికమవుతున్నాయని పేర్కొంటున్నారు.సాయంత్రం వేళల్లో బెల్ట్ షాపుల ముందు మద్యం సేవించే వారి గుంపులు కనిపించడం సాధారణంగా మారిపోయిందని గ్రామస్తులు చెబుతున్నారు.చిన్నపిల్లలు,మహిళలు,విద్యార్థినులు ఆ మార్గాల్లో వెళ్లేందుకు కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది.కొన్ని చోట్ల బెల్ట్ షాపుల ముందు బార్లు తలపించేలా కూర్చొని మద్యం సేవించడం వల్ల అసౌకర్యకర వాతావరణం ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల అభివృద్ధి,యువత భవిష్యత్తు,కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.కేవలం మండల కేంద్రంలోనే కాకుండా మండలంలోని దాదాపు ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొన్నందున సంబంధిత ఎక్సైజ్,పోలీస్ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.మద్యం విక్రయాలపై నియంత్రణ లేకపోతే గ్రామీణ సమాజం మరింతగా దెబ్బతినే ప్రమాదం ఉందని,కుటుంబాలను కాపాడాలంటే బెల్ట్ షాపుల నిర్మూలనే శాశ్వత పరిష్కారమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.గ్రామాల ప్రశాంతతను కాపాడేందుకు అధికారులు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే గ్రామాలలో పెద్దలు,యువత కూడా ముందుకు రావాలని పలువురు మేధావులు హెచ్చరించారు.

## చైనా దాచిన నిజాలు.. 37 ఏళ్ల తర్వాత వెలుగులోకి!



ప్రజాస్వామ్యం కోసం వీధుల్లోకి వచ్చిన వేలాది మంది యువత.. ట్యాంకులతో వారిపై విరుచుకుపడిన సైన్యం.. ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన 1989 టియానన్‌మెన్ స్క్వేర్ మారణకాండ ఇప్పటికీ చైనా చరిత్రలో చెరగని మచ్చగానే మిగిలింది. ఈ ఘటనకు 37 ఏళ్లు పూర్తైన సందర్భంగా నాటి ఉద్యమానికి సంబంధించిన మరికొన్ని అరుదైన చిత్రాలు వెలుగులోకి రావడంతో ప్రపంచ దృష్టి మరోసారి ఆ రక్తచరిత్రపైకి మళ్లింది. ప్రపంచ చరిత్రలో ఇప్పటికీ అనేక ప్రశ్నలకు సమాధానాలు దొరకని ఘటనల్లో టియానన్‌మెన్ స్క్వేర్ మారణకాండ ఒకటి. ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు వీధుల్లోకి రావడం.. ఆ ఉద్యమాన్ని చైనా ప్రభుత్వం ట్యాంకులు, సైన్యంతో అణచివేయడం.. వందల మంది, మరికొందరి అంచనాల ప్రకారం వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం.. ఇవన్నీ చైనా చరిత్రలో చెరగని మచ్చగా మిగిలిపోయాయి. 1980ల చివర్లో చైనా వేగంగా ఆర్థిక సంస్కరణల దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, రాజకీయ స్వేచ్ఛలు మాత్రం కఠిన నియంత్రణలోనే ఉండేవి. అవినీతి పెరుగుతోందన్న విమర్శలు, భావ ప్రకటన స్వేచ్ఛపై ఆంక్షలు, ప్రజాస్వామ్య సంస్కరణలపై యువతలో పెరుగుతున్న ఆకాంక్షలు దేశవ్యాప్తంగా అసంతృప్తికి దారితీశాయి. ఈ నేపథ్యంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి చెందిన సంస్కరణవాది నేత హు యాబాంగ్ మరణం ఉద్యమానికి నాంది పలికింది. హు యాబాంగ్‌ను విద్యార్థులు, మేధావులు మార్పుకు ప్రతీకగా భావించేవారు. ఆయన మరణం తర్వాత 1989 ఏప్రిల్‌లో వేలాది మంది విద్యార్థులు బీజింగ్‌లోని టియానన్‌మెన్ స్క్వేర్‌కు చేరుకున్నారు. మొదట ఇది కేవలం సంతాప సభగానే ప్రారంభమైనప్పటికీ, క్రమంగా అవినీతి వ్యతిరేక పోరాటం, ప్రజాస్వామ్య సంస్కరణలు, భావ ప్రకటన స్వేచ్ఛ కోసం భారీ ఉద్యమంగా రూపాంతరం చెందింది. రోజులు గడిచేకొద్దీ నిరసనల తీవ్రత పెరిగింది. విద్యార్థులతో పాటు కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ పౌరులు కూడా ఉద్యమంలో చేరారు. లక్షలాది మంది స్క్వేర్‌లో గుమికూడడంతో బీజింగ్ అంతర్జాతీయ మీడియా దృష్టిలోకి వచ్చింది. ఒక దశలో ఈ ఉద్యమం చైనా కమ్యూనిస్టు పాలనకే సవాలుగా మారిందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. పరిస్థితి అదుపు తప్పుతోందని భావించిన ప్రభుత్వం మే నెలలో మార్షల్ లా ప్రకటించింది. ఆ తర్వాత ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. జూన్ 3 రాత్రి నుంచి జూన్ 4 తెల్లవారుజామున వరకు సైన్యం ట్యాంకులు, సాయుధ బలగాలతో బీజింగ్‌లోకి ప్రవేశించి నిరసనలను అణచివేసింది.

ఆ రాత్రి ఏం జరిగిందన్నది ఇప్పటికీ పూర్తిగా స్పష్టంగా లేకపోయినా, ప్రత్యక్ష సాక్షులు మరియు అంతర్జాతీయ మీడియా నివేదికలు వందల నుంచి వేల మంది వరకు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని సూచిస్తున్నాయి. చైనా ప్రభుత్వం మాత్రం అధికారిక మరణాల సంఖ్యను ఇప్పటికీ వెల్లడించలేదు. ఈ ఘటనలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దృశ్యం "ట్యాంక్ మ్యాన్". ట్యాంకుల వరుస ముందు ఒంటరిగా నిలబడి వాటిని అడ్డుకున్న ఆ వ్యక్తి ఎవరో ఇప్పటికీ తెలియదు. కానీ ఆ చిత్రం ప్రభుత్వ శక్తికి ఎదురుగా వ్యక్తి ధైర్యానికి ప్రతీకగా చరిత్రలో నిలిచిపోయింది. ఇప్పుడు 37 ఏళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన కొత్త చిత్రాలు ఆ రోజుల్లోని ఉద్రిక్త వాతావరణాన్ని మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. స్క్వేర్‌లో గుమికూడిన విద్యార్థులు, తాత్కాలిక శిబిరాలు, ప్రజల రద్దీ, సైనిక కదలికలు, ఆందోళనల మధ్య నెలకొన్న ఉద్విగ్న పరిస్థితులు ఈ ఫొటోల ద్వారా మరోసారి ప్రపంచం ముందు ప్రత్యక్షమవుతున్నాయి. చరిత్రలో నమోదు కాని కొన్ని క్షణాలను కూడా ఇవి వెలుగులోకి తీసుకొస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. టియానన్‌మెన్ ఘటనలో కీలక పాత్ర పోషించిన హు యాబాంగ్ చైనా కమ్యూనిస్టు పార్టీలో సంస్కరణవాది నేతగా గుర్తింపు పొందారు. సాంస్కృతిక విప్లవ సమయంలో అన్యాయానికి గురైన వారికి పునరావాసం కల్పించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఆయనను ప్రజల్లో మరింత గౌరవనీయుడిగా మార్చాయి. 1987లో ఆయన పదవి నుంచి తప్పించబడ్డారు. 1989 ఏప్రిల్‌లో ఆయన మరణించడంతో విద్యార్థులు నివాళుల కోసం స్క్వేర్‌కు చేరుకోవడం చివరికి పెద్ద ఉద్యమంగా మారింది. ఈ ఘటనపై చైనాలో ఇప్పటికీ బహిరంగ చర్చలు పరిమితంగానే ఉన్నాయి. పాఠ్యపుస్తకాలు, మీడియా, సోషల్ మీడియా వేదికలపై కఠిన నియంత్రణ కొనసాగుతోంది. అయినప్పటికీ విదేశాల్లోని చరిత్రకారులు, మానవ హక్కుల సంస్థలు ప్రతి సంవత్సరం ఈ సంఘటనను గుర్తు చేస్తూనే ఉన్నాయి. అణచివేత వల్ల ఈ ఉద్యమం లక్ష్యాన్ని సాధించకపోయినా, ప్రజాస్వామ్యం, పౌర హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛపై ప్రపంచవ్యాప్తంగా జరిగిన చర్చల్లో అది ఒక శాశ్వత గుర్తుగా మిగిలిపోయింది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన ఈ కొత్త చిత్రాలు ఆ పోరాటంలో నిలిచిన వేలాది యువత ఆశలు, భయాలు, ధైర్యానికి మరోసారి సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

## విజయదుర్గ పీఠాధిపతి మృతి పట్ల వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి: విజయదుర్గ పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం మృతిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "పీఠాధిపతి మృతి ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటు. ఆధ్యాత్మిక రంగానికి విశిష్ట సేవలందిస్తూ వేలాది మంది భక్తులకు మార్గదర్శకులుగా నిలిచారు. ధర్మ పరిరక్షణ, సనాతన ఆధ్యాత్మిక విలువల ప్రచారం.. భక్తి మార్గ బోధన కోసం ఆయన జీవితాంతం అంకితభావంతో కృషి చేశారు" అని వైఎస్ జగన్ అన్నారు. "సుబ్రహ్మణ్యం గారి సేవలు, బోధనలు భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆయన మరణం భక్తజనులకు తీవ్ర వేదన కలిగించింది. సుబ్రహ్మణ్యం గారి కుటుంబ సభ్యులకు, శిష్యులకు, భక్తులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నా. సుబ్రహ్మణ్యం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# ఎపి కి చల్లటి కబురు ..!



అమరావతి : గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ అత్యంత చల్లటి కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. రాష్ట్రంలోని అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలను రుతుపవనాలు తాకినట్లు భారత వాతావరణ శాఖ అధికారికంగా వెల్లడించింది. రాబోయే రోజుల్లో రుతుపవనాలు వేగంగా ముందుకు కదలనున్నాయి. ఈ నెల 10వ తేదీ నాటికి ఎపిలోని సగానికి పైగా భూభాగానికి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తొలకరి జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికే కేరళలోకి ప్రవేశించాల్సిన నైరుతి రుతుపవనాలు, ఈసారి మూడు రోజులు ఆలస్యంగా గురువారం కేరళను తాకాయి. అయినప్పటికీ, ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాగే రుతుపవనాల సీజన్‌లో దేశంలో 90 శాతం మేర సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి స్పష్టం చేసింది. రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ.. ఉక్కపోత, ఎండల తీవ్రత వెంటనే తగ్గే పరిస్థితి లేదని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా ప్రాంతంలో వేడిగాలుల ప్రభావం మరికొద్ది రోజుల పాటు కొనసాగుతుందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తొలకరి జల్లులు కురిసి, రుతుపవనాలు పూర్తిగా విస్తరిస్తేనే ఉష్ణోగ్రతలు అదుపులోకి వస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## కాపీ కొట్టిన పథకానికి పాస్ మార్కులు రాలేదు: మాజీ మంత్రి



కాకినాడ: కూటమి ప్రభుత్వం చేతిలో మోసపోయామంటూ నిరుద్యోగులు, రైతులు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆశ్రయిస్తున్నారని మాజీ మంత్రి కన్నబాబు అన్నారు. శనివారం కాకినాడలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు తీర్చడంతో ప్రభుత్వం విఫలమవడం వల్లే.. అమరావతి రైతులు మొదలుకుని డీఎస్సీ అభ్యర్థుల వరకు ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్ ముందే గోడు వెళ్లబోసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తే తండోపతండాలుగా జగన్ వద్దకు ఎందుకు వస్తారో కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం బీజేపీ, జనసేన కూటమిలో భాగస్వామ్యులైతే కాంగ్రెసేమో వారికి రహస్య మిత్రులని ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే ఏకైక మట్నగాడు వైఎస్ జగన్ అన్నారు. వామపక్షాలు స్పందిస్తున్నా.. ప్రభుత్వాన్ని ఉధృతంగా నిలదీసే శక్తి కేవలం వైయస్ జగన్‌కే ఉంది. మూడు ప్రాంతాల్లో మూడు సభలు పెడతామంటున్న కూటమి నేతలు, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని గుండెల మీద చేయి వేసుకుని, దేవుడిపై ప్రమాణం చేసి చెప్పగలరా? ఆడబిడ్డ నిధి కింద 18 నుండి 50 ఏళ్ల మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైంది? నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతిని ఇవాల్టికి ఒక్క నిరుద్యోగికైనా ఇచ్చామని చెప్పగలరా? అని అడిగారు. జగన్ ఇచ్చిన 'అమ్మఒడి'ని కాపీ కొట్టి 'తల్లికి వందనం' అని పేరు మార్చారని అయినప్పటికీ పథకం అమలులో కనీసం పాస్ మార్కులు తెచ్చుకోలేదన్నారు. ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ 'తల్లికి వందనం' ఇస్తామన్న మాటను తుంగలో తొక్కారు. తల్లికి వందనం పథకంలో ఏకంగా 20 లక్షల మంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం మొండిచేయి చూపింది. రూ.13,112 కోట్ల బడ్జెట్ అవసరమైతే.. కూటమి ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.8,456 కోట్లే అన్నారు. ఆక్వా రైతులను ఆదుకోకుండా.. నిన్న ఎక్స్‌పోలో 'బ్లూ ఎకానమీ' అంటూ బాబు గొప్పలు చెప్తున్నారు. జగన్ హయాంలో ఆక్వా రైతులకు కరెంట్ సబ్సిడీ ఇచ్చి, రొయ్యల మేత ధరలు పెరగకుండా నిలబెట్టాం. కూటమి రాగానే రొయ్యల మేత ధరలు ఎందుకు పెరిగాయి?.. సీజన్ వచ్చేసరికి రొయ్యల ధరలు ఎందుకు పడిపోతున్నాయని మాజీ మంత్రి కన్నబాబు కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు.

## హైడ్రాపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: నగరంలోని విపత్తు నిర్వహణ, ప్రజా ఆస్తుల రక్షణ, పట్టణ నియంత్రణ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడానికి ఏర్పాటైన సంస్థే హైడ్రా . అయితే ఇది గత కొంతకాలంగా బాగా ఫేమస్ అయ్యింది. అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటనలకు సంబంధించి హైడ్రా పేరు మార్మోగుతూనే ఉంది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సంస్థను ఏర్పాటు చేశారు. 2024, జూలైలో దీన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీపుకొచ్చారు. అయితే తాజాగా హైడ్రాపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అని పేరు పెట్టడానికి గల కారణాలను వెల్లడించారు. నియంతగా పేరుగాంచిన హిట్లరే ఇందుకు కారణమన్నారు సీఎం రేవంత్. హైడ్రా అనే పేరు హిట్లర్‌కు చాలా ఇష్టమని, హిట్లర్‌కు చాలా దగ్గరగా ఉన్న హంతక ముఠా పేరు హైడ్రా అని సీఎం రేవంత్ తెలిపారు. అందుచేత అక్రమ కట్టడాలు చేసే వారు భయపడాలనే ఉద్దేశంతోనే హైడ్రా అని పేరుపెట్టామన్నారు. హైదరాబాద్‌లో చెరువులను ఎవరు ఆక్రమించాలనుకున్నా భయపడాలని ఉద్దేశంతోనే ఈ పేరు పెట్టామన్నారు.

# మయన్మార్‌తో చెలిమి



అనుచిత కారణాలవల్ల తరచు వార్తల్లో ఉండే మయన్మార్ నుంచి ఆ దేశాధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లాయింగ్ అయిదు రోజుల పర్యటన కోసం శనివారం మన దేశం వచ్చారు. ఆయనతోపాటు వచ్చిన బృందంలో కేబినెట్ మంత్రులు, వ్యాపారవేత్తలు ఉన్నారు. కొన్ని దశాబ్దాలక్రితం ఇలాంటి పర్యటన ఊహించలేం. ఎందుకంటే ఆ దేశం నిరంతరం సైన్యం పడగనీడలో మనుగడ సాగిస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను సైన్యం బతకనీయదు. 2020లో తిరుగులేని మెజారిటీతో వరసగా రెండోసారి ఎన్నికైన ప్రజా స్వామ్య ఉద్యమ నేత ఆంగ్ సాన్ సూకీ నాయకత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమాక్రసీ (ఎన్‌ఎల్‌డీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, ఏడాదిలోపే సైనిక దళాలు హస్తగతం చేసుకున్నాయి. మన పొరుగును మనం ఎంచుకోలేం. అక్కడ ఎలాంటి ప్రభుత్వాలుండాలో ఆశించటం కూడా అసాధ్యం. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో మన ప్రయోజనాలు తప్ప వేరే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని, అందుకోసం అక్కడి పాలకులపై 'నైతిక ఒత్తిడి' తీసుకురావాలనుకోవటం వృథా ప్రయాసగా, అనవసర చాదస్తంగా భావించే ధోరణి అలుముకుంది. మార్క్సిజాన్ని అనుసరిస్తున్నానని చెప్పుకొనే చైనా దశాబ్దాల క్రితమే ఈ సూత్రాన్ని నమ్మి మయన్మార్‌ను అక్కున చేర్చుకుని అన్నివిధాలా లాభపడింది. వాస్తవానికి మయన్మార్‌తో మన దేశానికి సన్నిహిత సంబంధాలుండేవి. 1951లో ఆ దేశంతో స్నేహ ఒప్పందం కుదిరింది. 1955లో మనతోపాటు అలీనోద్యమ అంకు రార్పణకు తోడ్పడిన దేశాల్లో మయన్మార్ ఒకటి. కానీ 1958లో సైనిక పాలకుల ఆగమనం తర్వాత ఆ సంబంధాలు దెబ్బతిన్నాయి. మనమే కాదు... దాదాపు ప్రపంచ దేశాలన్నీ దానితో 'దౌత్యపరమైన అంటరానితనాన్ని' పాటించటం మొదలెట్టాయి. 1988లో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని సైనిక పాలకులు అణిచేయటాన్ని నిరసిస్తూ సూకీకి భారత్ మద్దతు ప్రకటించింది. 1992లో జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ అవగాహన అవార్డుకు ఆమెను ఎంపిక చేసింది. కానీ వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2002లో మళ్లీ దాంతో సంబంధ బాంధవ్యాలు పునరుద్ధరించి మాండలేలోని భారత కాన్సులేట్‌ను పునఃప్రారంభించింది. తిరిగి మళ్లీ 2014లో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీయే అధికారంలోకొచ్చేవరకూ ఇరు దేశాల సంబంధాలూ అంతంత మాత్రమే. 2017లో మోదీ మయన్మార్‌ను సందర్శించారు. మన దేశానికి మయన్మార్‌తో 1,643 కిలోమీటర్ల పొడవునా అంతర్జాతీయ సరిహద్దు ఉంది. ఇందులో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ (520 కి.మీ.), నాగాలాండ్ (215 కి.మీ.), మిజోరం (510 కి.మీ.), మణిపూర్ (398 కి.మీ.)ఉన్నాయి. 2021లో తిరిగి సైనిక పాలకులు అధికారం చేజిక్కించుకున్నాక మన దేశం గతంలో మాదిరి మయ న్మార్‌ను ఏకాకిని చేయాలనుకోలేదు. నిరంతరం సంబంధ బాంధవ్యాల్లో ఉంటే అక్కడ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అది దోహదపడుతుందనీ, దాంతోపాటు సరిహద్దు భద్రత విషయంలో మన ప్రయోజనాలు నెరవేరుతాయనీ భావించింది. దానికితోడు మయ న్మార్‌ను దూరం చేసుకుంటే అది చైనాకు దగ్గరకావటం మినహా సాధించేదేమీ ఉండదని కూడా అనుకుంది. అందుకే కావొచ్చు... సైనిక చీఫ్ పదవి వదులుకుని, దేశాధ్యక్షుడైన రెండు నెలల్లోనే తన తొలి విదేశీ పర్యటనకు మిన్ మన దేశాన్ని ఎంచుకున్నారు. నిరుడు డిసెంబర్, ఈ ఏడాది జనవరి మధ్య జరిపిన ఎన్నికల్లో మిన్ భారీ ఓట్లతో విజయం సాధించారు. దాదాపు అన్ని విపక్షాలనూ ఎన్నికల్లో పాల్గొననీయకపోవటంవల్ల ఇది సాధ్యమైంది. ఆ సంగతలావుంచి మయన్మార్‌తో కుదిరిన ఒప్పందాలు మన దేశానికి వ్యూహాత్మకంగా, భద్రతాపరంగా మేలుచేసేవే. అంతర్జాతీయ కరెన్సీ బదులు మన రూపాయి, మయన్మార్ క్యాట్‌లలో లావాదేవీలు జరుపుకోవాలనీ... ఇంధనం, మైనింగ్, ఆగ్రో ప్రోసెసింగ్ రంగాల్లో సహకరించుకోవాలనీ నిర్ణయించుకున్నాయి. అలాగే నౌకా శ్రయ నిర్మాణంలో మయన్మార్‌కు తోడ్పడేందుకు అవగాహన కుదిరింది. ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి రేపే సంస్థలకు ఆశ్రయం లభించకుండా చర్యలు తీసుకుంటామని మయన్మార్ హామీ ఇచ్చింది. వర్తమానంలో ఇరుగు పొరుగుమధ్య సర్దుబాట్లు తప్ప 'అనవసర' చాదస్తాలు ఉండబోవని ఈ పర్యటన నిరూపించింది.

# యుద్ధం ఉన్నట్టా... లేనట్టా?!



అయోమయాన్ని సృష్టించటానికీ, అవతలి పక్షంపై పైచేయి సాధించటానికీ ఎంతకైనా తెగించే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి అమెరికన్ కాంగ్రెస్‌కు పెద్ద అబద్ధం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇరాన్‌తో శత్రుత్వాన్ని ఆపి, అక్కడున్న సేనలనువెంటనే వెనక్కి పిలిపించాలని 215--208 ఓట్ల తేడాతో బుధవారం అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించగా, 'అసలు యుద్ధం ఎక్కడుంది? అది ఏప్రిల్ మొదటి వారంలోనే ముగిసి పోయింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అది కొనసాగుతోంది'అంటూ ట్రంప్ లేఖ రాశారు. ఇజ్రాయెల్‌తో కుమ్మక్కై, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై మొదలు పెట్టిన దండయాత్ర ఇప్పటికీ ఆగలేదు. హొర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. తమ షరతులకు తలొగ్గితేనే ఒప్పందం సాధ్యమంటూ ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ తీర్మానానికి కొన్ని గంటలముందు కూడా అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. కానీ ఈ ఘర్షణల్ని యుద్ధంగా పరిగణించరాదని ట్రంప్ భాష్యం చెబుతున్నారు. నిజానికి యుద్ధం ఆపాలని ప్రతినిధుల సభ ఆదేశించినంత మాత్రాన ట్రంప్‌కొచ్చే నష్టమేం లేదు. ఆ తీర్మానం చట్టపరంగా కీలకమైన చర్యే కావొచ్చు, కానీ ఆచరణలో అదే మంత పనికొచ్చేది కాదు. నలుగురు రిపబ్లికన్ సభ్యులు డెమాక్రాట్లతో చేయి కలపటంతో తీర్మానం ఆమోదం పొందింది. 1973లో వచ్చిన యుద్ధ అధికారాల చట్టంకిందకాంగ్రెస్ అనుమతి లేకుండా అధ్యక్షుడు యుద్ధంలోకి దిగితే, రెండు నెలల్లో దాన్నిముగించాల్సి ఉంటుంది. ఒకవేళ యుద్ధం ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉందని భావిస్తే మరో 30 రోజులు పొడిగించటానికి అధ్యక్షుడికి వెసులుబాటుంది. కానీ అటు తర్వాత మాత్రం అసాధ్యం. ట్రంప్ రాసిన లేఖ ప్రకారం నిండా నెలకుమించి యుద్ధం సాగలేదు! కాల్పుల విరమణ అమల్లో ఉందంటే యుద్ధం లేనట్టేననీ, 'అవసరమైన'సందర్భాల్లో చేస్తున్న దాడుల్ని యుద్ధంగా పరిగణించరాదనీ యుద్ధ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ వాదిస్తున్నారు. తలా తోకా లేకుండా మాట్లాడటంలో ట్రంప్ సిద్ధహస్తుడు. ఒకపక్క కాంగ్రెస్ చేసిన తీర్మానం దేశభక్తి రాహిత్యమంటూనే, అదే నోటితో అదెప్పుడో ముగిసిందని చెబు తున్నారు. ఆయన తర్కం ప్రకారం యుద్ధం చేయటమే దేశభక్తి అయితే, దాన్ని నిలి పేసిన తనకూ దేశభక్తి లోపించినట్టే. ఈ వాదప్రతివాదాల మాటెలావున్నా ఇలాంటి అధ్యక్షుణ్ణి నెత్తిన పెట్టుకున్నందుకు ముమ్ముందు ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదు. ఈ నెలాఖరుతో యుద్ధం వంద రోజులకు చేరుతుంది. యుద్ధం ఆగేందుకు ఇప్పటికి నాలుగుసార్లు ప్రతినిధుల సభలో డెమాక్రాట్లు తీర్మానాలు పెట్టారు. కానీ మొదటి మూడుసార్లూ అవి వీగిపోయాయి. మూడోసారి తీర్మానమైతే 212--212తో ఎటూతేలకుండా ముగిసింది. ఈసారి అది నెగ్గినా ట్రంప్ తన తర్కంతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యుద్ధంవల్ల ఇరాన్‌లో ఇంతవరకూ 3,400 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 13 మంది అమెరికన్ సైనికులు మరణించారు. 2,900 కోట్ల డాలర్లు ఖర్చయిందని పెంటగాన్ చెబుతుండగా, ఇదంతా ముగిసేసరికి లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ మూర్ఖత్వం ఇలాగే కొనసాగితే అమెరికా నిండా మునగటం ఖాయం. దాంతో పాటు డాలర్‌తో ముడిపడివున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ దివాలా స్థితికి చేరుకుంటాయి. ఇంధనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటి ఇప్పటికే ట్రంప్ రేటింగ్ నేల చూపులు చూస్తోంది. ప్రతినిధుల సభ చేసిన తీర్మానంవంటిదే రిపబ్లికన్ల ఆధిక్యతగల సెనేట్‌లో కూడా చేస్తే అమెరికా అధ్యక్షుడి సంతకం అవసరం లేకుండానే యుద్ధం ఆపాల్సి ఉంటుంది. అయితే అలాంటి సందర్భం ఎదురైనప్పుడు సైతం దాన్ని ట్రంప్ వీటో చేయొచ్చని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ తీర్మా నిస్తే తప్ప ఇవన్నీ పెద్దగా పనికొచ్చేవి కాదు. ఇప్పటికే మొత్తం ఓటర్లలో 64 శాతంమంది ట్రంప్ యుద్ధోన్మాదాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. తటస్థ ఓటర్లలో అయితే 73 శాతంమంది యుద్ధం ఆపాలని కోరుకుంటున్నారు. ఎవరెంతగా కోరుకున్నా ట్రంప్ మాత్రం స్వీయ వినాశనంవైపే అమెరికాను తీసుకుపోతున్నారు.

## "అమ్మా... నాన్నా... మళ్లీ నీట్ పరీక్ష రాసే ధైర్యం నాకు లేదు."

# ఒక పరీక్ష... లక్షల జీవితాలు!




నాగ్‌పూర్‌లో ఆత్మహత్యకు ముందు 18 ఏళ్ల ఆకాంక్ష చతుర్వేది రాసిన ఈ వాక్యం నేటి భారత విద్యావ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతోంది. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్‌కు చెందిన ఆ యువతి డాక్టర్ కావాలనే కలతో నెలల తరబడి కష్టపడి మే 3వ తేదీన నీట్-2026 పరీక్ష రాసింది. పరీక్ష బాగా రాశానని, మంచి ర్యాంకు వస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పింది. కానీ ప్రశ్నాపత్రం లీకైన నేపథ్యంలో పరీక్ష రద్దు చేస్తున్నట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) మే 12న ప్రకటించగానే ఆమె ఆశల ప్రపంచం కుప్పకూలిపోయింది. జూన్ 3న వెలుగులోకి వచ్చిన ఆమె సూసైడ్ నోట్ దేశాన్ని కలచివేస్తోంది. వంటమనిషిగా పనిచేస్తున్న ఆమె తండ్రి కృష్ణకుమార్ చతుర్వేది మూడు సార్లు గుండెపోటుకు గురైనా, అప్పులు చేసి కూతురిని కోచింగ్‌కు పంపించాడు. కుటుంబం పెట్టుకున్న ఆశలు, తనపై ఉన్న బాధ్యత, మళ్లీ మొదటి నుంచి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఆమెను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేశాయి. చివరకు ప్రాణాలు తీసుకునేలా చేశాయి. నీట్ పరీక్ష ఒత్తిడి, పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల జాబితా ఆందోళన కలిగిస్తోంది. నీట్ పరీక్ష రద్దు తరువాత రాజస్థాన్‌కు చెందిన 22 ఏళ్ల ప్రదీప్ మేఘ్వాల్, బిహార్‌కు చెందిన శృతి కుమారి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రితిక్ మిశ్రా, ఢిల్లీలోని అన్షికా పాండే వంటి విద్యార్థుల బలవన్మరణాలు కూడా ఇదే ఆవేదనను ప్రతిబింబిస్తున్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం... గత ఐదేళ్లలో నీట్ ఒత్తిడిని తట్టుకోలేక 93 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2025లో అత్యధిక మరణాలు నమోదవగా, 2026లో ఇప్పటివరకు 14 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇవి వ్యక్తిగత విషాదాలు కావు; మన విద్యా వ్యవస్థ సృష్టిస్తున్న సామాజిక సంక్షోభానికి సంకేతాలు. ఏటా 22.8 లక్షల మంది విద్యార్థులు వైద్య విద్య కోసం పోటీ పడుతుంటే, అందుబాటులో ఉన్న సీట్లు 59,416 మాత్రమే! అంటే ప్రతి 38 మందిలో ఒకరికే అవకాశం దక్కుతోంది. 2016లో నీట్‌ను ప్రవేశపెట్టినప్పుడు పారదర్శకత, సమాన అవకాశాలు, అవినీతి నిరోధం లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. ప్రశ్నాపత్రాల లీకులు, అవకతవకలు, ఫలితాల వివాదాలు వరుసగా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. 2024లో ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ ఏడాది అత్యాధునిక భద్రతా ఏర్పాట్లు, ఏఐ నిఘా, 5జీ జామర్లు ఉన్నప్పటికీ ప్రశ్నాపత్రం అక్రమార్కుల చేతికి చేరింది. పరీక్ష రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మోదీ ప్రభుత్వ పాలనాకాలంలో ఇప్పటివరకూ 79 పరీక్షల పత్రాలు లీకైనట్టు వస్తున్న వార్తలు ఆందోళనకరం. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడిన పరీక్షలను కూడా విశ్వసనీయంగా నిర్వహించలేకపోవడం కేంద్ర విద్యా యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనం. ఈ ఏడాది సీబీఎస్ఈ పరీక్షల మూల్యాంకనంపై కూడా ఈ ఏడాది తీవ్ర విమర్శలు వచ్చాయి. లక్షలాది మంది విద్యార్థులు రీ-వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవడం, మూల్యాంకన వ్యత్యాసాలపై ఆరోపణలు రావడం, డేటా భద్రతపై సందేహాలు తలెత్తడం ఆందోళనకరం. దేశంలో అత్యంత కీలకమైన పరీక్షా వ్యవస్థలు నీట్, సీబీఎస్ఈ రెండింటిలోనూ ఇంతటి వివాదాలు చోటుచేసుకోవడం మోడీ ప్రభుత్వ వైఫల్యానికి సంకేతం. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అయినా కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం.వైద్య విద్య ప్రవేశపరీక్షను రాష్ట్రాల నుంచి తప్పించి జాతీయ పరీక్షగా నిర్వహించడంపైనా విమర్శలు ఉన్నాయి. రాష్ట్రాల విద్యా వాస్తవాలు, ప్రాంతీయ అసమానతలు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒకే పరీక్షతో అందరినీ కొలవడం సరైంది కాదు. ప్రస్తుతం ఉన్న కేంద్రీకృత విధానం విద్యార్థులను కోచింగ్ పరిశ్రమపై ఆధారపడేలా చేస్తోంది. విద్య జ్ఞాన సాధన ప్రక్రియ కాకుండా ర్యాంకుల వేటగా మారిపోయింది! ధనిక కుటుంబాల పిల్లలకు ఖరీదైన కోచింగ్ అందుబాటులో ఉండగా, సామాన్య కుటుంబాల ప్రతిభావంతుల పిల్లలు ప్రారంభం నుంచే అసమాన పోటీలోకి నెట్టబడుతున్నారు. ఈ విధానం మారాలి. పాఠశాల విద్యలో సాధించిన ప్రతిభ, ప్రవేశ పరీక్ష ఫలితాలు, ఇతర అర్హతలను సమన్వయం చేసే విధానాలను పరిశీలించాలి. వైద్య విద్యా సీట్ల సంఖ్యను పెంచాలి. విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక సహాయక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. విద్యను వ్యాపారంగా మార్చిన కోచింగ్ సంస్కృతిని నియంత్రించాలి. పరీక్షను ఎదుర్కొనే ధైర్యాన్ని చంపేయడం కాదు; సవాళ్లను ఎదుర్కొనే సత్తాను ఇవ్వడం విద్యావ్యవస్థ లక్ష్యంగానూ, లక్షణంగానూ ఉండాలి. ఒత్తిడితో నలగని విద్యార్థులను దేశానికి అందివ్వాలి.